PRABHATA SURYA
ప్రభాత సూర్య
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 మంగళవారం 30 సెప్టెంబర్ 2025 సంపుటి: 01, సంచిక : 79

విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news

## ఈవీ ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటుకు మార్గదర్శకాలు విడుదల చేసిన కేంద్రం

దేశవ్యాప్తంగా పీఎం ఈ-డ్రైవ్ పథకం కింద కేంద్రం దాదాపు 72,300 పబ్లిక్ ఈవీ ఛార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయడానికి మార్గదర్శకాలను జారీ చేసింది. దీని కోసం రూ.2,000 కోట్ల ఖర్చు చేయనుంది. ఈ పథకం కోసం ప్రభుత్వం రూ.10,900 కోట్లను కేటాయించిన సంగతి తెలిసిందే. ఉచిత ఛార్జర్లను అందించే నిబంధనకు అంగీకరిస్తే ప్రభుత్వానికి చెందిన కార్యాలయాలు, రెసిడెన్షియల్ కాంప్లెక్సులు, ఆసుపత్రులు, విద్యా సంస్థలు ఉన్న ప్రదేశాల్లో ఈవీ ఛార్జింగ్ పరికరాలపై 100 శాతం సబ్సిడీ ఇవ్వనున్నారు. నగరాలు, హైవేల వెంట ప్రభుత్వ నిర్వహణలో ఉన్న ప్రదేశాలలో ప్రభుత్వం సెటప్ ఖర్చులలో 80 శాతం, ఛార్జింగ్ పరికరాల ఖర్చులలో 70 శాతం సబ్సిడీని

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

**మూడు విడతల్లో పంచాయితీలు రెండు విడతల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీలు**

# మోగిన నగారా



- ఎంపీటీసీ, జడ్పీటీసీ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు షెడ్యూల్‌ను రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటన
- మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు
- నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు
- రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు
- 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు
- 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు

రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది. పంచాయతీరాజ్‌శాఖ నుంచి రిజర్వేషన్ల సమాచారం అందడంతో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం అయింది. హైకోర్టు ఆదేశాలతో ఎన్నికలకు న్యాయపరమైన ఆటంకాలు లేకుండా విస్తృతస్థాయిలో చర్చించిన తరువాత సోమవారం నాడు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది.

3



## తెలంగాణ బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు

- గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి బతుకమ్మ వేడుక నమోదైంది
- పది వేల మంది మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ.. పాటలు పాడుతుండగా గిన్నిస్ బుక్ ప్రతినిధులు

సూర్య హైదరాబాద్

తెలంగాణ బతుకమ్మ సంబరాలు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్‌ను సొంతం చేసుకున్నాయి. ఏకంగా రెండు గిన్నిస్ రికార్డులను సాధిం చి చరిత్ర సృష్టించాయి. హైదరాబాద్ సరూర్‌నగర్ స్టేడియంలో మహా బతుకమ్మ కార్యక్రమాన్ని అధికారులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కోసం 10 వేల మందితో బతుకమ్మ వేడుకను అధికారులు చేపట్టారు. మహా బతుకమ్మ దగ్గర గిన్నిస్ బుక్ రికార్డు సభ్యుల పర్యవేక్షణ చేశారు. ఈ నేపథ్యంలో మహా బతుకమ్మ కార్యక్రమం ఏకంగా రెండు గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డులను సొంతం - మిగతా3లో



### ఈసీ ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

- కేరళలో ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణ చేపట్టేందుకు సిద్ధమవుతున్న కేంద్ర ఎన్నికల సంఘం
- అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రతిపక్ష యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కలిసి అందుకు వ్యతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం
- ఆ తీర్మానానికి ప్రతిపక్ష కూటమి మద్దతు



### రాజీనామాలు చేయకపోతే తొలగింపులే

- నేడే లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగుల రాజీనామా
- అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనకు వచ్చిన వెంటనే ప్రభుత్వ రంగంలో భారీగా ఉద్యోగుల తగ్గింపునకు శ్రీకారం
- రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రభుత్వ రంగంలో అత్యంత భారీ సంఖ్యలో నిష్క్రమణలు ఇవే కావడం గమనార్హం.
- ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉద్యోగాల నుంచి తప్పుకొనే ఉద్యోగులకు ట్రంప్ సర్కారు స్వచ్ఛంద రాజీనామాల కార్యక్రమం అమలు



## పోటీ చేయడానికి వీరు అనర్హులు!

- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల
- మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు.. ఆ తర్వాత సర్పంచ్‌లకు!
- ముగ్గురు పిల్లలున్న వారు పోటీకి అనర్హులన్న నిబంధనపై గందరగోళం
- తెలంగాణలో కొనసాగుతున్న పాత నిబంధన
- ప్రభుత్వ నిర్ణయం కోసం ఆశావహుల ఉత్కంఠభరిత ఎదురుచూపు


## స్థానిక సమరానికి బీజేపీ సై

- కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై ప్రజలు విసిగిపోయారు
- తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల
- మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణ
- కాంగ్రెస్ ప్రభుత్వంపై రాంచందర్ రావు విమర్శలు
- ఎన్నికలను ఉద్దేశపూర్వకంగానే ఆలస్యం చేశారని ఆరోపణ



సూర్య హైదరాబాద్

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో, ఈ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరేయడం ఖాయమని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ధీమా వ్యక్తం చేశారు. అధికార కాంగ్రెస్‌తో పాటు గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై కూడా ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, ఈ ఎన్నికల ఫలితాలు దానికి నిదర్శనంగా నిలుస్తాయని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘం - మిగతా3లో



### రాహుల్ ప్రాణాలకు ముప్పు

- అమిత్ షాకు కాంగ్రెస్ సంచలన లేఖ
- ఏబీవీపీ మాజీ నేత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆగ్రహం
- ఈ విధమైన వ్యాఖ్యలు చేసిన నేతపై వెంటనే చర్యలు తీసుకోకపోతే లోక్‌సభలో ప్రతిపక్ష నేతపై హింసకు పాల్పడినట్లు నిర్ధారణ అవుతుంది
- రాహుల్ గాంధీని ఛాతీపై కాల్చి చంపాలని మహదేవ్ బహిరంగ ప్రకటన చేశారు
- రాహుల్ గాంధీకి ఎదురైన బెదిరింపు కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు.. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తిపై జరిగిన దాడి

## 42 శాతం రిజర్వేషన్ వల్ల ఎవ్వరికి నష్టం రాదు

- తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్
- స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌లకు అందరూ సహకరించాలి
- 50 శాతం రిజర్వేషన్ పరిమితి గురించి కొందరు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు
- మార్పులు చేసుకోవడానికి రాజ్యాంగం అవకాశం కల్పించింది



సూర్య హైదరాబాద్

42 శాతం రిజర్వేషన్ వల్ల ఎవరికీ నష్టం వాటిల్లదని, స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్‌లకు అందరూ సహకరించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. 50 శాతం రిజర్వేషన్ పరి మితి గురించి కొందరు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని, మార్పు లు చేసుకోవడానికి రాజ్యాంగం అవకాశం కల్పించిందని గుర్తుంచుకో వాలని ఆయన - మిగతా3లో

## స్థానిక ఎన్నికలకు సంక్షేమ పథకాలే మా బలం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల మనసు గెలుచుకున్నాయి
- బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక, పరిపాలనా వ్యవస్థలు దెబ్బతిన్నాయి
- రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాం



## బాకీ కార్డుతో రేవంత్ సర్కార్‌ను భరతం పడతాం



- ఎన్నికలు ఎప్పుడొచ్చినా గెలిచేది బీఆర్ఎస్ పార్టీనే
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- గల్లీ ఎన్నికలైనా, ఢిల్లీ ఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయే
- తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయి

సూర్య హైదరాబాద్

కాంగ్రెస్ మోసాలను ఎండగట్టేందుకు ప్రారంభించిన 'బాకీ కార్డు' ఉద్యమమే రేవంత్ సర్కార్ భరతం పట్టే బ్రహ్మాస్త్ర మని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. గల్లీ ఎన్నికలైనా, ఢిల్లీ ఎన్నికలైనా గెలిచేది బీఆర్ఎస్ పార్టీయే నని స్పష్టం చేశారు. తెలంగాణలోని సబ్బండ వర్ణాలు తిరిగి కేసీఆర్‌నే ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నాయని అన్నారు. సోమవారం - మిగతా3లో

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలి

**సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు**



**భువనగిరి సెప్టెంబర్ 29( ప్రభాత సూర్య):** జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. ఆదివారం రాత్రి భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో సిపిఎం సభ్యుల జనరల్ బాడీ సమావేశం జి.ఎన్.పి ఫంక్షన్ హాల్లో జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ అక్టోబర్ మాసంలో జరగబోయే సర్పంచి, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల్లో ప్రజల సమస్యల పైన నిరంతరము ఉద్యమాలు నిర్వహిస్తూ గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం పాటుపడుతున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఇప్పటి దాకా అనాజిపురం గ్రామంలో సిపిఎం సర్పంచ్ , ఎంపిటిసి లు గ్రామ అభివృద్ధి కోసం చాలా పెద్ద ఎత్తున కృషి చేశారని, మండలంలో ఆదర్శవంతమైన గ్రామముగా తీర్చిదిద్దారని తెలియజేశారు. ప్రభుత్వం నుండి గ్రామ అభివృద్ధి కోసం అనేక నిధులను తీసుకువచ్చి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీ, ప్రభుత్వ భవనాలను నిర్మాణం చేయడంలో గ్రామ సమగ్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారని మరో మారు గ్రామంలో సిపిఎం సర్పంచ్ ఎంపిటిసి లను రాజకీయాల కతీతంగా ప్రజలందరూ గెలిపించాలని నర్సింహ కోరారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల మాజీ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం, సీనియర్ నాయకులు గునుగుంట్ల శ్రీనివాస్, గ్రామ కమిటీ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, ఒకటవ శాఖ కార్యదర్శి ఏదునూరి వెంకటేశ్, రెండవ శాఖ కార్యదర్శి కడారి కృష్ణ , పార్టీ సభ్యులు యండి.జహంగీర్, ఎదునూరి జమ్మయ్య, గంగనబోయిన బాలనరసింహ, ముచ్చపతి బాలయ్య, గంగనబోయిన పాండు, పిట్టల వెంకటేశం, బొల్లెపల్లి స్వామి, తోటకూర మల్లేశం,బొల్లేపల్లి పరమేశ్, మైలారం శివ, బొల్లెపల్లి కిషన్,బొల్లేపల్లి ప్రవీణ్, ఎండి. ముస్తఫా, ఎండి. రఫిక్, రషీద్ గంగనబోయిన రాజు, బాలకృష్ణ, రాయపురం సురేష్, బరిగల నవీన్, పిట్టల శ్రీశైలం, మావురం కృష్ణ , బొల్లెపల్లి ప్రణయ్, గంగాధరి గణేష్ ,భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# దివిస్ సహకారంతో ఆర్వో ప్లాంట్ ప్రారంభం






**చౌటుప్పల్.సెప్టెంబర్ 29. ప్రభాత సూర్య:** చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు తాళ్లసింగారం గ్రామంలోని కొత్తపేట కాలనీలో స్థానిక దివిస్ పరిశ్రమ సహకారంతో 5,36000 రూపాయల అంచనా వ్యయంతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కమీషనర్ గుత్తా వెంకట్ రాంరెడ్డి, దివిస్ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ లో ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఆర్వో ప్లాంట్ ను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్, గుత్తా శ్రీధర్ రెడ్డి, మారుపాక నర్సింహ గౌడ్, కొసనమ రాంరెడ్డి ,బొంగు మల్లేష్ ,మందారి మార్క్, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తోర్పునూరి శ్రీకాంత్ గౌడ్ , కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దొనకొండ కృష్ణ ,మారుపాక సతాయ్య, మారుపాక స్వామి,మారుపాక జంగయ్య, కొండాపురం గణేష్, దొనకొండ నర్సింహ, బండమీద వెంకటేష్,నల్ల గణేష్, కోతి శ్రీనివాస్ రెడ్డి, రామస్వామి, పోలేపల్లి ముత్తయ్య, బత్తుల అంజయ్య, సంకబుడ్డి ఐలయ్య,మారుపక గణేష్, పెద్దగొని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామం లో సారీస్ ఆఫ్ ఇండియా మేళా...



**మాదాపూర్ ప్రభాత సూర్య :** మాదాపూర్ లో నీ శిల్పారామం లో నవరాత్రి, బతుకమ్మ మరియు దసరా సెలెబ్రేషన్స్ అండ్ సారీస్ అఫ్ ఇండియా మేళ ను నిర్వహిస్తున్నారు. డెవలప్మెంట్ అఫ్ కమీషనర్ హ్యాండ్లూమ్స్, గవర్నమెంట్ అఫ్ ఇండియా మరియు వీవెర్స్ సర్వీస్ సెంటర్ హైదరాబాద్ వారి ఆధ్వర్యం లో దాదాపుగా వంద చేనేత స్టాల్స్ ఏర్పాటుచేయడం జరిగాయి. బనారస్, చెందేరి, కోట, గుజరాతీ, ఉప్పాడ, బనారస్, కాశ్మీరీ, మొదలైన చీరలు సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మ ను పేర్చి సందర్శకులతో కలిసి ఆడుకున్నారు. సోమవారం సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా బెంగళూరు నుండి విచ్చేసిన వైష్ణవి నాట్యశాల గురువు శ్రీ మిథున్ శ్యామ్ మరియు శ్రీ దీపక్ గారి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో గజవదాన బేడువే,అఖిలాండేశ్వరి, రంజని మాల,అమ్మ ఆనంద దాయిని, అయిగిరినందిని, అష్టలక్ష్మి మొదలైన అంశాలను అనన్య, లక్షిత, నమ్రత, ప్రిష్ణ, పర్ణిక, పూర్వీక, శాన్వి, స్పతిక, శ్రీజ, తపస్య, సహన మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. రేపటినుండి సౌత్ సెంట్రల్ జోన్ కల్చరల్ సెంటర్ నాగపూర్ వారు శ్పాన్సార్ చేసిన తెలంగాణ, మహారాష్ట్ర, జమ్ము, పంజాబ్, చత్తీస్గఢ్, మధ్య ప్రదేశ్ రాష్ట్రాల జానపద నృత్యాలు ఏర్పాటుచేయడం జరిగింది.

# బీసీ రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలి

**తెలంగాణ రజక వృత్తిదారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య**




**చౌటుప్పల్. సెప్టెంబర్ 29 ప్రభాత సూర్య :** బీసీ 42 శాతం రిజర్వేషన్లను ఏ,బి,సి,డి వర్గీకరణ చేయాలని తెలంగాణ రజక వృత్తిదారుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య అన్నారు. సోమవారం చౌటుప్పల్ రజక సంఘం జనరల్ బాడీ సమావేశంను సామకూర యాదయ్య అధ్యక్షతన మార్కెట్ యార్డ్ లో నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య పాల్గొని మాట్లాడుతూ... స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్లలో 42 శాతం లో ఏ,బి,సి,డి వర్గీకరణ చేపట్టి బీసీలలోని అన్ని కులాలకు సమానంగా అందించాలని సందర్భంగా డిమాండ్ చేశారు. 120 కులాలు ఉన్నటువంటి బీసీ లలో కేవలం నాలుగైదు కులాలు మాత్రమే స్థానిక సంస్థల రాజకీయ రిజర్వేషన్లు పొందుతున్నాయని మిగిలిన కులాలకు కనీసం గ్రామపంచాయతీ మెట్లు కూడా ఎక్కలేని పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డ్ మెంబర్లలో ఏబిసిడి వర్గీకరణ చేపట్టే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని ఈ సందర్భంగా కోరారు. రజకుల పైన పెద్ద ఎత్తున జరుగుతున్న కుల వివక్షత దాడులు, దౌర్జన్యాలు అరికట్టడానికి ప్రత్యేక రక్షణ చట్టం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వ కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బాతరాజు యాదగిరి, జిల్లా కార్యదర్శి వడ్డెబోయిన వెంకటేష్,కానుగు బాలరాజు,సామకూర యాదయ్య, మలిగే ధశరథ,మలిగే నరసింహ, బాలకృష్ణ, మెలిగే జంగయ్య, బాతారాజు వెంకటేశం, కానుగు సతీష్, గరిశే నరసింహ, ఐతారాజు లక్ష్మయ్య,సారయ్య, కానుగు శివ,మలిగే బాలకృష్ణ పాల్గొన్నారు.

# మిత్ర యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం

**అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్**





**చౌటుప్పల్. సెప్టెంబర్ 29. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మున్సిపాలిటీ విద్యానగర్ కాలనీలో మిత్ర యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు వారిని పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ తన చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. .దుర్గమ్మ సన్నిధిలో అన్నదాన కార్యక్రమానికి తనను ఆహ్వానించి తనతోటి ప్రారంభించిన ఉత్సాహ కమిటీకి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.అమ్మవారి ఆశీర్వాదంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి పూజలు నిర్వహించానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉత్సాహ కమిటీ సభ్యులు పాలకూర్ల మహేష్, బాలరాజు, టి రవి, పాలకూర రమేష్, ఎండి అమీద్, జమల్ పూర్ సాయి, సునీల్, అభి, వంశీ, రవితేజ, పాశం మణిదీప్, ఉత్తేజ్, యశ్వంత్, వికాస్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో దుస్తులు పంపిణీ చేసిన గోపి రజక

**? తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి**



**రామంతపూర్, సెప్టెంబర్ 29( ప్రభాత సూర్య ):** హైదరాబాద్ రామంత పూర్ డాన్ బాస్కో అనాధ పిల్లల ఆశ్రమంను రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు సర్ధార్ గోపి రజక సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆశ్రమంలో ఉన్న పిల్లల పరిస్థితిని అడిగి తెలుసుకుని ఆశ్రమ ఫాదర్తో మాట్లాడటం జరిగింది. డాన్ బాస్కోలో ఉంటున్న చిన్నారులు చదువులలో, చేతివృత్తుల్లో ఎంతో ప్రావీణ్య సాధిస్తూ ఉన్నత స్థాయికి ఎదుగుతున్నందుకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని గోపి రజక అన్నారు. ప్రతిఒక్కరు సమాజానికి ఎంతో కొంత సహాయం చేయాలని చేయించాలని అన్నారు. "పే బ్యాక్ టు సొసైటీ" అని చెప్పిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మాటలను గుర్తుచేసుకున్నారు. రజక సీనియర్ నాయకులు అద్దని కృష్ణ , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బాసరాజుల యాదగిరి, రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక ఆర్థిక సహకారంతో చిన్నారులకు దుస్తులు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు ముందస్తుగా దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## చేనేత సహకార సంఘం 80 వ వార్షిక మహాసభలు

**-జిల్లా సహాయ సంచాలకులు అన్నదేవర శ్రీనివాసరావు**




**చౌటుప్పల్.సెప్టెంబర్ 29. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండలం, కొయ్యలగూడెం గ్రామంలోని చేనేత సహకార సంగం 80వ వార్షికోత్సవ మహాసభలను సోమవారం గడ్డం జయశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదాద్రి భువనగిరి జిల్లా సహాయ సంచాలకులు అన్నదేవర శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ వార్షిక మహాసభలలో 2024- 25 సంవత్సరం వార్షిక లావాదేవీలను, ఆడిట్ బ్యాలెన్స్ షీట్ ను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా అన్నదేవర శ్రీనివాసరావు ప్రభుత్వ పథకాలు, త్రిఫ్ట్ ఫండ్, రుణమాఫీ, నేతన్న భీమా, చేనేత అభయ హస్తం వంటి పథకాలను సభ్యులకు వివరించారు. అనంతరం సభ్యులు ముఖ్య అతిథులను ఘనంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్ భాస్కర్,పొట్ట బత్తిని ఉపేందర్, గుర్రం వెంకటేశ్వర్లు,పి హరికృష్ణ,రవ్వ సంతోష్, కర్నాటి పారిజాత, మాచర్ల ఈశ్వరమ్మ, చేనేత సహకార సంఘం సభ్యులు, నేతన్న లు పాల్గొన్నారు.

## డాక్టరేట్ సాధించిన గుంటూరు హర్షవర్ధన్






**చౌటుప్పల్.సెప్టెంబర్ 29. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ పరిధిలోని దివిస్ లాబరేటరీస్ ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తున్న గుంటూరు హర్షవర్ధనాచార్యులు గౌరవ డాక్టరేట్ సాధించారు. భారత ప్రభుత్వ ఆమోదం పొందిన ఐకానిక్ పీస్ అవార్డు కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈ గౌరవ డాక్టరేట్ ను ఢిల్లీలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో హర్షవర్ధన్ కు ప్రదానం చేశారు. నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎంఎస్సీ ఆర్గానిక్ చదివిన హర్ష వర్ధన్ గత ఎనిమిది సంవత్సరాలుగా దివీస్ లేబరేటరీస్ లో ఉద్యోగిగా పనిచేస్తున్నారు. ఇతను జ్యోతిష్య శాస్త్రంలో డిప్లమా పూర్తి చేసి గత ఐదు సంవత్సరాలుగా ఆస్ట్రాలజీలో సేవలందిస్తున్నారు.తన ప్రతిభను గుర్తించి గౌరవ డాక్టరేట్ కు ఎంపిక చేసినట్లు హర్షవర్ధన చార్యులు పత్రికకు ఇచ్చిన ప్రకటన ద్వారా తెలియజేశారు.తనకు గౌరవ డాక్టరేట్ అందించినందుకు హర్షవర్ధన్ ఐకానిక్ పీస్ అవార్డు కౌన్సిల్ కు, తనకు శుభాకాంక్షలు తెలియజేసిన బందుమిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె శేఖర్ రెడ్డి**



**చౌటుప్పల్.సెప్టెంబర్ 29. ప్రభాత సూర్య :** చౌటుప్పల్ మండలంలో భారీ వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పల్లె శేఖర్ రెడ్డి కోరారు. సోమవారం చౌటుప్పల్ సిపిఐ మండల పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ... భారీ వర్షాల కారణంగా పాల్గొని మండల వ్యాప్తంగా పత్తి సాగుచేసిన రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు.భారీ వర్షాల కారణంగా పత్తి చేను పూత, కాయలు రాలిపోయాయి అన్నారు. వెంటనే ప్రభుత్వం వ్యవసాయ అధికారులతో నష్టపోయిన పత్తి పంటలను అంచనా వేసి ఎకరాకు ఇరవై వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో చౌటుప్పల్ మున్సిపల్ శాఖ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, పిల్లి శంకర్, ఉడత రామలింగం,రొండీ నరసింహ,బత్తుల సుధాకర్,టంగుటూరి రాములు, బెదరకోట యాదయ్య, దాసరి అంజయ్య, నీల బిక్షపతి, మహేశ్వరం యాదయ్య, వంటల వెంకటేష్,దాసరి కృష్ణ, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతితో మానవ అనుబంధాన్ని గుర్తుచేసే ప్రత్యేకమైన పండుగ బతుకమ్మ.....

గోదావరి అంజిరెడ్డి....

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య** : ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా ప్రకృతిని ఆరాధించే అతిపెద్ద పండుగ బతుకమ్మ అని భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని సురభి కాలనీలో బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భీమని విజయలక్ష్మి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గోదావరి అంజిరెడ్డి మాట్లాడుతూ.. పూలు బాగా వికసించే కాలంలో, జలవనరులు సమృద్ధిగా పొంగి పొరలే సమయంలో భూమితో, జలంతో, మానవ అనుబంధాన్ని గుర్తుచేసే వినూత్నమైన పండుగ బతుకమ్మ అని అన్నారు. మహిళలు తమ కష్ట సుఖాలు, ప్రేమ, స్నేహం, బంధుత్వం, ఆప్యాయతలు, భక్తి, భయం మొదలైన అంశాలన్నింటినీ పాట రూపంలో ఆలపించే అద్భుత ఘట్టం బతుకమ్మ సొంతమని అన్నారు. ఈ పండుగ ఎలా మొదలైందో చెప్పడానికి అనేక కథలు ప్రాచుర్యంలో ఉన్నప్పటికీ బతుకమ్మ అంటే తెలంగాణ అస్తిత్వం అనడంలో మాత్రం అతిశయోక్తి లేదని అన్నారు. అనంతరం బతుకమ్మ వేడుకలో పాల్గొన్న మహిళలకు నిర్వాహకురాలు భీమని విజయలక్ష్మి పసుపు కుంకుమలతో పాటు చీరలను వాయినంగా అందజేశారు. తన ఆహ్వానాన్ని మన్నించి పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మహిళలకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చ నాయకురాళ్లు రాధ మూర్తి, పద్మ, రేణుక, గాయత్రి, మహేశ్వరి, కాంచన కృష్ణ,




వినీత సింగ్, స్నిగ్ధ తో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శివన్నగూడ రైతు సేవా సహకార సర్వసభ్య సమావేశం



**మర్రిగూడ సెప్టెంబర్ 29 ప్రభాత సూర్య** మర్రిగూడ మండలంలోని శివన్నగూడ రైతు సేవ సర్వసభ్య సమావేశం బ్యాంక్ చైర్మన్ బలం నరసింహ అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు సమావేశంలో పెట్రోల్ బంక్, సూపర్ మార్కెట్, ఫంక్షన్ హాల్, నిర్మించడానికి పాలకవర్గం తీర్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ యాదగిరిరావు, సీఈవో మధు, వెంకటేష్, రాజశేఖర్, కిరణ్ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు

## భవాని యూత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు



**నల్గొండ సెప్టెంబర్ 29 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం విద్యానగర్ కాలనీ జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం సమీపంలో దేవి నవరాత్రుల ఉత్సవాల భాగంగా అమ్మవారు సోమవారం సరస్వతి అలంకారం భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం భవాని యూత్ ఆధ్వర్యంలో అభిషేకం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పగిళ్ల శివ,, పిట్టల శివ,, నరేష్,,మాట్లాడారు నల్గొండ పట్టణ ప్రజల పై దుర్గ భవాని ఆశీస్సులు ఉండాలని పిల్లాపాపలతో, ఆయుష్ ఆరోగ్యాలతో, పాడి పశు సంపదలతో అష్ట ఐశ్వర్యాలతో చల్లని చూపులు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంతోష్ మాత దేవాలయ అర్చకులు శ్రీకాంతచార్యులు భవాని మాతలు కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ విజయవంతం

జిల్లా అధ్యక్షురాలు మందడి సంధ్యా రెడ్డి



**నల్గొండ సెప్టెంబర్ 29 ప్రభాత సూర్య** ఈ నెల 25న రెడ్డి జాగృతి ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ ను విజయవంతం చేసినందుకు మహిళా సోదరీమణులకు రెడ్డి జాగృతి మహిళా జిల్లా అధ్యక్షురాలు మందడి సంధ్యా రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సోమవారం కృతుంగా హోటల్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ తీరొక్క పూలతో వివిధ కాలనీల నుండి బతుకమ్మలను పేర్చి ఎన్జీ కళాశాల మైదానం కి బతుకమ్మలతో ర్యాలీగా వచ్చి విజయవంతం చేసిన వారికి ధన్యవాదాలు. మహిళలు రాజకీయంగా ఉద్యోగాలపరంగా సమాజంలో ముందడుగులో ఉండాలని కోరుకున్నారు రాజకీయాలకి అతీతంగా సహకరించిన వివిధ పార్టీల నాయకులకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను తెలిపారు. కార్యక్రమంలో రెడ్డి జాగృతి జిల్లా అధ్యక్షులు గాదె సైదిరెడ్డి యువజన అధ్యక్షుడు ,మైల మురళీధర్ రెడ్డి, నాయకులు ,కందిమల్ల నాగమణి రెడ్డి ,కోమటిరెడ్డి అరుణ, బుచ్చిరెడ్డి ,యాస సరళ రెడ్డి ,జినుగు జ్యోతి రెడ్డి, నామిరెడ్డి శ్రీలత రెడ్డి, మైల జ్యోతి, బోధనపు శోభ, అలుగుబెల్లి వెంకటరెడ్డి, కంచరకుంట్ల వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస్ నగర్ కాలనీ లో దేవీ నవరాత్రి ఉత్సవాలు



**నల్గొండ సెప్టెంబర్ 29 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం శ్రీనివాస నగర్ కాలనీ అండాలు వీధి సోమవారం సరస్వతి అలంకారం దుర్గామాత భక్తులకు దర్శనం ఇచ్చారు. అనంతరం అభిషేకం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని వేణుగోపాల్ రెడ్డి కవిత లు మాట్లాడారు నల్గొండ పట్టణ ప్రజల పై దుర్గ భవాని ఆశీస్సులు ఉండాలని పిల్లాపాపలతో, ఆయుష్ ఆరోగ్యాలతో, పాడి పశుసంపదలతో అష్ట ఐశ్వర్యాలతో చల్లని చూపులు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దండం పెల్లి శంకర్ గౌడ్ లీలావతి, కాటమయ్య, నర్సిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రయ్య రాఘవేందర్ రెడ్డి రామ్ రెడ్డి, భవాని మాతలు కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ యూత్ దుర్గామాత మండపం వద్ద చిన్నారుల నృత్య ప్రదర్శన





**చౌటుప్పల్.సెప్టెంబర్ 29. ప్రభాత సూర్య** :రి చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో హనుమాన్ నగర్ కాలనీలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత మండపం వద్ద సోమవారం యూనివర్సల్ కిడ్స్ ఫ్రీ స్కూల్ నాట్యరాజన్ డ్యాన్స్ అకాడమీ వారి సహకారంతో చిన్నారులతో సాంప్రదాయ కళలైన కూచిపూడి, భరతనాట్యం చిన్నారులు చక్కగా ప్రదర్శన చేసి భక్తులని ఆనంద పరవశంలో ముంచెత్తారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 18వ వార్డు మాజీ కౌన్సిలర్ కామిశెట్టి శైలజ భాస్కర్ గుప్తా హాజరై మాట్లాడుతూ... చిన్నారులు ప్రదర్శించిన సాంప్రదాయ కూచిపూడి భరతనాట్యంను చూసి చిన్నారులను అభినందించారు. అలాగే దుర్గామాత మండపాల వద్ద సినిమా పాటలు కాకుండా భక్తి గీతాలు ప్రదర్శించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ కాలనీ పెద్దలు భీమిడి మోహన్ రెడ్డి, కాసోజు గోవర్ధన చారి, హనుమాన్ యూత్ అధ్యక్షులు శ్యామల సత్యనారాయణ, దుర్గామాత ఉత్సవ కమిటీ అధ్యక్షులు తడక అమర్, కాసోజు మధు, యోగి శ్రీకాంత్, కిరణ్, ఓర్సు రాజు, నాట్యరాజన్ డాన్స్ అకాడమీ నిర్వాహకురాలు సంధ్య,మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం

ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్,
గుమ్మల మోహన్ రెడ్డి



**నల్గొండ సెప్టెంబర్ 29 ప్రభాత సూర్య** బిఆర్ఎస్ అలియాస్ టి ఆర్ ఎస్ పార్టీ బాకీ,వడ్డీ కార్డు విడుదల అధికారం కోల్పోయిన తర్వాత భీఆర్ఎస్ చెంచాలు సోయి లేకుండా మాట్లాడుతున్నారని డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డితో కలిసి బిఆర్ఎస్ బాకీ కార్డుల పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి పై ఘాటుగా విమర్శించారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు బిఆర్ఎస్ ఎలాంటి అభివృద్ధి చేయకుండా ప్రాజెక్టుల పేరుతో పేదల సొమ్మును దోచుకుతుందని విమర్శించారు. పేద ప్రజలకు గురించి పట్టించుకున్న దాఖలాలు లేవని ధ్వజమెత్తారు. అధికారం కోల్పోయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని జీర్ణించుకోలేక పోతున్నారని విమర్శించారు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదని అన్నారు. ఎస్సీలకు మూడెకరాల భూమిని పంపిణీ చేస్తామని చెప్పి బాకీ పడిందని ఎద్దేవ చేశారు. తిప్పర్తిలో ఆరు గ్యారెంటీలపై విడుదల చేసిన కార్డుపై నల్లగొండ సెంటర్లో చర్చకు రావాలని సవాల్ చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక 24 వేల కోట్లు రుణమాఫీ చేసిన ఘనత మా కాంగ్రెస్ పార్టీ దేనిని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి మీకు, మీ చెంచాలకు లేదని అన్నారు. నల్లగొండ అభివృద్ధి పథంలో మ ప్రాజెక్టులన దని ఎద్దే ఏనాడు కేసీఆర్ అసెంబ్లీలో చర్చకు రాకుండా ఫామ్ హౌస్ లో నిద్రపోతున్నాడని తెలిపారు. కాళేశ్వరం పేరు మీద లక్షల కోట్లు దోచుకున్నది వాస్తవమ కాదా అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుఫ్ రెడ్డి, నరేష్ పురం దేవాలయ కమిటీ చైర్మన్ చీదేటి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ షబ్బీర్ బాబా, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గా అధ్యక్షుడు మామిడి కార్తీక్, పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, కొప్పు నవీన్ గౌడ్, పిల్లి యాదగిరి యాదవ్, కిన్నెర అంజి, పెరికే చిట్టి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కడారి వెంకమ్మ మృతి బాధాకరం

ఆమె భౌతిక కాయానికి పూల మాల వేసి నివాళులు
అర్పించిన విద్యార్థి నాయకుడు సిలివేరు విష్ణు



**మర్రిగూడ సెప్టెంబర్ 29 ప్రభాత సూర్య** ?? మర్రిగూడ మండలం దామెర భీమనపల్లి గ్రామానికి చెందిన కడారి వెంకమ్మ వృద్దురాలు మృతి చెందడం బాధాకరమని వారి కుటుంబానికి తీరని లోటని మునుగోడు నియోజకవర్గ విద్యార్థి ఉద్యమ నాయకుడు మాజీ ఎంపీటీసీ సిలివేరు విష్ణు అన్నారు ఆమె సోమవారం మృతి చెందడం తో ఆమె కుటుంబ సభ్యులును పరమార్శించి ఆమె భౌతిక కాయనికి పూలమాల వేసి ఆయన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా ప్రధాన అనుచరులైన కడారి యాదయ్య, పెద్దయ్య ల తల్లి గారు వెంకమ్మ మరణించడం బాధగా ఉన్నదని వారి కుటుంబానికి ఏ ఆపద వచ్చిన అండగా ఉంటానని ఆయన అన్నారు .ఆయన వెంట . మునుగాల నాగిరెడ్డి, సిరగోని రవి యాదవ్, సిరికొండ సత్తయ్య, నడిమింటి రవి, పెంబళ్ల శేఖర్, చిలివేరు సైదులు, సిరికొండ వెంకటయ్య, ఐతరాజు రాములు, సిరికొండ నర్సింహా, కన్నెబోయిన యాదయ్య, సిరగోని వెంకటయ్య, వట్టిపల్లి రాములు, సిరికొండ కేశవులు, వట్టిపల్లి సత్తయ్య, సిరగోని సత్తయ్య, సిరగోని నర్సింహా, సిరగోని శంకర్, కాస సురేష్, జంపాల రాజు, సిరగోని పెద్ద యాదయ్య, చాపల లక్ష్మయ్య, సిరికొండ శ్రీను, మరియు తదితరులు ఉన్నారు

## మేరా దేశ్ పహలే ప్రదర్శన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు, బీజేపీ రాష్ట్ర నాయకత్వం....



**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య** : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకుని సేవా పక్షం లో భాగంగా సెప్టెంబర్ 30వ తేదీ ఈ రోజు సాయంత్రం 5 గంటలకు హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్, కొండాపూర్ లో జరగబోయే “మేరా దేశ్ పహలే ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ నరేంద్ర మోడీ” ప్రత్యేక ప్రదర్శన ఏర్పాట్లను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గౌతమ్ జీ, ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ,రంగారెడ్డి జిల్లా సేవా పక్షం కన్వీనర్ రాధాకృష్ణ యాదవ్, రంగారెడ్డి అర్బన్ జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షులు హనుమంత్ నాయక్,రంగారెడ్డి జిల్లా బీజేపీ పదాధికారులు, సీనియర్ నాయకులు తో కలిసి గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజకీయ ప్రస్థానంలో ప్రజలకు తెలియని స్ఫూర్తిదాయకమైన విశేషాలు ఈ ప్రదర్శనలో ప్రతిఫలిస్తాయి. అందువల్ల పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని మోదీజీ జీవనయాత్రను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.

## డీసీసీబీ ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి



**నల్గొండ సెప్టెంబర్ 29 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణంలో క్లాక్ టవర్ సమీపంలో నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధ్యక్షుల కుంభం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బ్యాంకు సిబ్బంది సద్దల బతుకమ్మను ఆట,పాటలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ పాశం సురేందర్ రెడ్డి నర్మదా జనరల్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్ కురువ నాయక్, మహిపాల్ రెడ్డి, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలు ప్రతీక బతుకమ్మ

- ఓల్డ్ వీటి కాలనీవాసులు



**నల్గొండ సెప్టెంబర్ 29 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం ఓల్డ్ వీటి కాలనీ వనమ దామోదర్ నివాసంలో ఏర్పాటు చేసుకున్న కాలనీవాసులు సద్దల బతుకమ్మ సోమవారం బతుకమ్మ పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వనామ శోభ, జ్యోతి, లావణ్య, సునీతలు మాట్లాడారు తెలంగాణ మహిళల ఆత్మీయత ఆధ్యాత్మికత సాంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేక నిలుస్తుందని అన్నారు పకృతిని దైవంగా పూజించి పండుగ బతుకమ్మ నిలుస్తుంది ఇలాంటి పనులు నిర్వహించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలుపవచ్చు అని తెలిపారు. కాలనీవాసులతో కలిసి బతుకమ్మ ఆడి, పాడి బతుకమ్మ పండుగ సంబరాలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రూప, ధనుసా, పద్మా, రజిత కాలనీవాసులు ఇతరులు పాల్గొన్నారు

# తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

**మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో**
**ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుక సంబరాలు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 29 (ప్రభాత సూర్య) :** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతిక అని పుప్పాల పుష్పనీల అన్నారు. సోమవారం సిద్దిపేట నియోజకవర్గం, నర్మెట్ట గ్రామం మున్నూరు కాపు సంఘంలో ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం వారు మాట్లాడుతూ తిరొక్క పూలతో బతుకమ్మను తీర్చిదిద్ది ఇంటిల్లిపాది సంబరంగా జరుపుకునే ప్రకృతి పండుగని, రకరకాల పూలతో ఈ తొమ్మిది రోజులపాటు ముస్తాబయ్యే బతుకమ్మ సాక్షాత్తు అమ్మవారి స్వరూపమేనని అన్నారు. వందల ఏళ్ల నుంచి మన ఆడబిడ్డలు ఘనంగా జరుపుకుంటున్న బతుకమ్మ పండుగను తెలంగాణ రాష్ట్రం



ఏర్పాటనాటి నుండి ఓ వేడుకగా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రతి ఏడాది మహిళలంతా ఒక దగ్గర కలిసి ఉత్సాహంగా జరుపుకునే బతుకమ్మ పండుగను జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంతం పద్మ , ఖాతా లక్ష్మీ, పుప్పాల రజిత, ఆకుల భారతి, పత్యం రాణి, వెలగల భాగ్యలక్ష్మి, పుప్పాల స్వరూప, రామ రెడ్డి, గండ్లా పద్మ



,అశ్విని, అన్నపూర్ణ, జ్యోతి, మన్నెవ్వ,రేఖ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ దేవి అవతారంలో పూజలందుకున్న దుర్గాదేవి



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 29( ప్రభాత సూర్య)** యాదాద్రి భువనగిరి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రము లోని శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద సేవ ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు శ్రీ సరస్వతీ దేవి అవతారంలో పూజలందుకున్న దుర్గాదేవి అమ్మవారు దర్శనమివ్వగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు ఆశ్రమం వ్యవస్థాపకులు శ్రీ శ్రీ శ్రీ శంకరానంద స్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీ వెంకటేశ్వర రజక సహకార సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న

**కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి**





**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 29( ప్రభాత సూర్య )** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర రజక సహకార సంఘం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఉప్పల విజయలక్ష్మి- లింగస్వామి. ఈ కార్యక్రమంలో మహిళలు తదితరులు పాల్గొన్నారు

# సామాజిక సమస్యలపై కవులు కలాన్ని గళాన్ని ఎక్కుపెట్టాలి

**-ప్రముఖ సాహితీవేత్త నామవరపు కాంతేశ్వర్రావు**
**-వికాస వేదిక సాహిత్య సంస్థ జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవం**

**ఖమ్మం ( సూర్య ప్రతినిధి )** సమాజాన్ని పట్టిపీడిస్తున్న సమస్యలపై కవులు కళాకారులు తమ కలాన్ని గళాన్ని ఎక్కుపెట్టి సమాజ మార్పుకు కృషి చేయాలని ప్రముఖ సాహితీవేత్త నామవరపు కాంతేశ్వర్ రావు అన్నారు. ఆదివారం ఖమ్మం బస్ డిపో సమీపంలోని వెంకట తులసి టవర్స్ లో బుక్కా సత్యనారాయణ అధ్యక్షతన వికాస వేదిక సాహిత్య సంస్థ నూతన కమిటీ ఏర్పాటు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సాహిత్యకారులు ప్రముఖుల రచనలను నిరంతరం పఠిస్తూ తమ రచన శక్తికి పదును పెట్టుకోవాలని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాధన కోసం అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన చరిత్ర మనది అని అన్నారు. వారి చేసిన త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని సమాజాన్ని పట్టిపీడిస్తున్న సమస్యలపై స్పందించాల్సిన ఆవశ్యకత కవులపై ఉందన్నారు. క్రమశిక్షణతో కూడిన సాహిత్యకారులుగా తీర్చిదిద్ది మంచి మార్గదర్శనం చేస్తుందని అన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో చక్కని మన్ననలు అందుకుంటున్న నిబద్ధత గల సంస్థ వికాస వేదిక సాహిత్య సంస్థ అని పేర్కొన్నారు. వికాస వేదిక సాహిత్య సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల కాలంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురైనా తమ సంస్థను జిల్లాలో అగ్రగామిగా నిలవడానికి సంస్థ సభ్యులు అభిమానుల తోడ్పటే కారణం అన్నారు. కొద్ది రోజుల్లో 10 సంవత్సరాల పండుగను పురస్కరించుకొని



వర్తమాన కవుల పరిచయం ప్రముఖుల వ్యాసాలు పొందుపరుస్తూ ప్రత్యేక సంచికను తీసుకురానున్నట్టు తెలిపారు. అనంతరం నూతన కమిటీని కాంతేశ్వర రావు ప్రతిపాదించగా సత్యనారాయణ బలపరిచారు. వికాస వేదిక సాహిత్య సంస్థ నూతన కమిటీ ఎన్నిక ఖమ్మం జిల్లా నూతన కమిటీ అధ్యక్షురాలుగా గాజుల భారతి శ్రీనివాస్ కార్యదర్శిగా తిరునగరి శ్రీనివాసరావు కోశాధికారిగా చింతమళ్ళ సునీత గౌరవాధ్యక్షులుగా తులసీదాసు ఉపాధ్యక్షులుగా మలిశెట్టి కృష్ణమూర్తి ఐలయ్య బి నాగేశ్వరరావు చిన్న హుస్సేన్ పుల్లయ్య వసంత సహాయ కార్యదర్శులు కట్టెకోల చిన్న నరసయ్య నల్ల కృష్ణ శైలజ శోభనాద్రి వీరబాబు సంగమేశ్వర్ రావు అధికార ప్రతినిధి కే కృష్ణారావు గోవిందు న్యాయ సలహాదారు సాయి శ్రీనిజ లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు లెనిన్ శ్రీనివాస్ తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి ప్రముఖులు సాధనాల వెంకటస్వామి నాయుడు శంకర్ రెడ్డి వెంకటకృష్ణ ఆవుల వీరభద్రం విజయరామరాజు జయ వాసు రామయ్య జహీరుద్దీన్ రాజేంద్ర తదితరులు అభినందనలు తెలిపారు.రి

# పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయాలి

**:సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య**
**అక్టోబర్ 12 నుండి 14 వరకు పల్స్ పోలియో**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 29:** జిల్లాలో అక్టోబర్ 12 నుండి 14 వరకు నిర్వహించే పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్యర్వంలో టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు జిల్లాలో 1,88,895 మంది 0-5 సంవత్సరాలలోపు పిల్లలు ఉన్నట్లు వీరందరికి పల్స్ పోలియో చుక్కల మందు వేయాల్సి ఉందని ,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సర్వే ద్వారా అంచనా వేసినట్లు కలెక్టర్ తెలిపారు.పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయడానికి కలెక్టర్ ఆయా శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా పరిషత్ సీఈఓ, మున్సిపల్ కమిషనర్లు ఆధ్వర్యంలో గ్రామాలలో ,పట్టణాలలో టాం టామ్ ల ద్వారా గ్రామస్థాయిలో ప్రచారం నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు,వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ఆయా గ్రామాలలో పట్టణాలలో జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం చేయడానికి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది 1583, అంగన్వాడి సిబ్బంది 1505 ,ఆశా వర్కర్లు 904 మంది సిబ్బందితో పల్స్ పోలియో ఏర్పాట్లు చేయనున్నట్లు కు తెలిపారు . విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాలల ద్వారా అవగాహన ర్యాలీలు నిర్వహించాలన్నారు . అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు , సి డి పి ఓ లు అందరూ టీకా శిక్షణలు , పల్స్ పోలియో కార్యక్రమంలో చురుకుగా



పాల్గొనేలా సూచనలు ఇవ్వాలని మహిళా శిశు సంక్షేమ శాఖ, అధికారిని ఆదేశించారు . జిల్లా విద్యా అధికారి ఆధ్వర్యంలో మండలాధికారుల సమన్వయంతో మండల స్థాయిలో ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల తో సమీక్షలు నిర్వహించి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంచేయాలన్నారు .జిల్లా లోని అన్ని ఆర్టీసీ బస్టాండ్లలో ట్రాన్సిట్ బూతుల ఏర్పాటుకు ఆర్టీసీ సిబ్బంది ఏర్పాటుచేయాలని ఆదేశించారు . ఈ కార్యక్రమం విజయవంతం కోసం స్వచ్ఛంద సంస్థలైన రోటరీ క్లబ్ , రెడ్ క్రాస్, ఐఎంఏ, జిహెచ్ఎంసి సిబ్బంది స్వచ్ఛందంగా భాగస్వాములయ్యే ల చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్క తల్లిదండ్రులు తమ ఐదు సంవత్సరాల లోపు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పి సీఈవో జానకి రెడ్డి , డి డబ్ల్యు ఓ లలిత కుమారి అడిషనల్ డిఆర్డిఓ బాలరాజు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు .


# కొమిరిశెట్టి సాయిబాబా ను అరెస్ట్ చేసిన గచ్చిబౌలి పోలీసులు...

శేరిలింగంపల్లి ప్రభాత సూర్య: దశ మెట్రో రద్దు చేసినందుకు నిరసనగా రెండో దశ మెట్రో శిలా ఫలకం వద్ద భారీగా బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి నిరసన తెలియజేసిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా అందుకు గాను సాయిబాబాని అరెస్ట్ చేసిన పోలీసులు,అరెస్ట్ చేసి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కు తరలించడం తరలించారు. అనంతరం సాయిబాబా మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎన్నో ఆశలతో ఐటీ కారిడర్ నుండి మా ప్రాంతం ద్వారా శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు



సౌకర్యాన్ని కల్పించారు దీని ద్వారా అనేక ప్రాంతాలకు మా ప్రాంతానికి మెట్రో ద్వారా ప్రయాణం సులభంగా మారుతుంది అని ఆశ పడ్డాము. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నాలెడ్జి సిటీ నుండి ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ మీదుగా కోకాపేట్ నీయోపోలీస్ వరకు మాత్రమే ప్రతిపాదించడం విడ్డురం.అదే ఎయిర్పోర్ట్ కు సౌకర్యం కల్పించాలని నిరసన తెలియజేస్తున్నాము. మళ్ళీ వచ్చేది మా బిఆర్ఎస్ ప్రభుత్వమే మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పాత రూట్ లోనే మెట్రో రైలు సౌకర్యాన్ని కల్పించేలా చేస్తాం. అని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో శేరిలింగంపల్లి ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉబ్బు వెంకటయ్య



**చౌటుప్పల్.సెప్టెంబర్ 29. ప్రభాత సూర్య :**చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బాబు జగ్జీవన్ రావు యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గాదేవి అమ్మవారిని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య సోమవారం దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు పంచాలని, దుర్గామాత కృపా కటాక్షంతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయ వెంకట్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బోయ దేవేందర్ , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సత్తయ్య గౌడ్ , శనగలగుట లక్ష్మీనరసింహస్వామి, దేవస్థాన చైర్మన్ చింతల దేవరాజు , యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బోయ సంపత్, బాబు జగ్జీవన్ రామ్ యూత్ అధ్యక్షులు బోయ శివప్రసాద్, ఉపాధ్యక్షులు చేకూరి బాబు,యూత్ కమిటీ సభ్యులు, తూర్పుంటి వంశీ,బోయ శ్రీకాంత్, బోయ వంశీ,బోయ రాజు, బోయ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద సేవా ఆశ్రమ ట్రస్ట్ లో దుర్గామాత పూజలు నిర్వహించిన

**కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల విజయలక్ష్మి-లింగస్వామి దంపతులు**



**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 29( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ అన్నపూర్ణేశ్వరి నిత్య అన్నప్రసాద సేవా ఆశ్రమ ట్రస్ట్ లో ప్రత్యేక పూజలు నిర్వహించి, దుర్గాదేవి శ్రీ సరస్వతి దేవి అవతారంలో అమ్మవారిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల విజయలక్ష్మి-లింగస్వామి దంపతులు అనంతరం ఆశ్రమ నిర్వాహకులు శ్రీశ్రీశ్రీ శంకరనంద స్వామిజి ఉప్పల విజయలక్ష్మి-లింగస్వామి దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, గునిగంటి రాజు గౌడ్, పెద్దగోని విష్ణు గౌడ్, చిలువేరు అంజయ్య, కడారి శంకర యాదవ్, కొండ రవి, బద్దుల యాదగిరి యాదవ్, బద్దుల మల్లేష్ యాదవ్, నిమ్మల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత అసంఘటిత కార్మికుల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు గా విప్లవ కుమార్ పటేల్ నియామకం



**ఖమ్మం ( సూర్య ప్రతినిధి )** కాంగ్రెస్ పార్టీ అనుబంధ అఖిల భారత అసంఘటిత కార్మికుల ఉద్యోగుల కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గా సిహెచ్ విప్లవ కుమార్ పటేల్ ని ఆ సంఘం రాష్ట్ర చైర్మన్ కౌశల్ సమీర్ నియమించడం జరిగింది. అట్టి నియామక పత్రాన్ని రాష్ట్ర కమిటీ కార్యాలయంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా విప్లవ కుమార్ పటేల్ మాట్లాడుతూ జిల్లాలో అసంఘటిత కార్మికులు అయిన హమాలీ ఆటో మోటర్ భవన నిర్మాణ కాంట్రాక్టు కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## చదువుల తల్లి సరస్వతిగా కన్యకా పరమేశ్వరిదేవి

**అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి**



**పెబ్బేరు సెప్టెంబర్ 29 ప్రభాత సూర్య** దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలో. శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఎనిమిదో రోజు సోమవారం చదువుల తల్లి సరస్వతి దేవీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుంచే అమ్మవారి మూలవిరాట్తో పాటు ఉత్సవ విగ్రాహానికి ఆలయ అర్చకులు దంపతులు పూజలో కూర్చుకున్నారు. అనంతరం దాదాపు 100 మందికి పైగా మహిళలు చిన్నమ్మవారికి ఒడి బియ్యం పోశారు. వివిధ రకాల చీరలను సమర్పించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహంతో పురుషులు, మహిళలు పల్లకీసేవ నిర్వహించారు. అనంతరం తీరొక్క పూలతో బతుకమ్మలను తయారు చేసి మహిళలు, చిన్నారులు బతుకమ్మ ఆడారు. అనంతరం ఆలయ అర్చకులు మహా మంగళహారతి నీరాజనం ఇచ్చి భక్తులకు తీర్థ, ప్రసాదాలను అందజేశారు. దాతల సహకారంతో ఆర్యవైశ్య సంఘం సభ్యులు అన్నప్రసాదం, అల్పాహారం వితరణ చేశారు.దేవీ నవరాత్రులను పురస్కరించుకొని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఏర్పాటు అల్పాహారాన్ని స్వీకరించారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య, మహిళ, యువజన కమిటీల సభ్యులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**కలెక్టర్ పి. ప్రావీణ్య**
**కోడ్‌ను కచ్చితంగా అమలు చేయాలి.**
**ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్ 8125352721**

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 29:** జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ – రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిబంధనలు పాటిస్తూ, శాంతియుత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని అన్నారు ఈ నేపథ్యంలో నేటి నుంచే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వస్తుందని, అన్ని రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు, రెవెన్యూ, ఎక్సైజ్, పంచాయతీ రాజ్, ఇతర శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాళ్లలో తగిన వసతులు కల్పించేందుకు సంబంధిత అధికారులు ముందుగానే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎంపీపీలు, తహసిల్దార్లు, ఎంపీడీవోలు స్థానిక స్థాయిలో అమలుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నియమావళి ఉల్లంఘన జరిగితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమయానికి ఎన్నికల సామగ్రి, సిబ్బంది, రవాణా తదితర ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా భద్రతా చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో స్థానిక ఎన్నికల సమాచారం కోసం తెలుసు కోవడానికి సంగారెడ్డి జిల్లా



పరిషత్ లో ప్రత్యేక హెల్ప్ లైన్ నంబర్ 8125352721 ను ఏర్పాటు చేయడం జరిగింది. ఎన్నికలకు సంబంధించిన ఎటువంటి సమస్యలు, సందేహాలు, ఫిర్యాదులు ఉన్నా ఈ హెల్ప్ లైన్ ద్వారా వెంటనే సమాచారం తెలుసుకోవచ్చానని అన్నారు . ఈ కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ ,జడ్పీసీఈఓ జానకి రెడ్డి ,అదనపు జడ్పీసీఈఓ స్వప్న ,డి పి ఓ సాయిబాబా, జిల్లా స్థాయి అధికారులు, పాల్గొన్నారు.

## ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు

**పకృతిని పూజించడమే బతుకమ్మ పండుగ**
**– ఆర్ అండ్ బి ఈఈ శ్రీధర్ రెడ్డి**



**నల్గొండ సెప్టెంబర్ 29 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం ఎన్జీ కళాశాల మైదానంలో బతుకమ్మ పండుగ ఉత్సవాల భాగంగా సోమవారం సద్దుల బతుకమ్మను ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్ అండ్ బి శాఖ ఈఈ కే శ్రీధర్ రెడ్డి మాట్లాడారు తెలంగాణ మహిళల ఆత్మీయత ఆధ్యాత్మికత సాంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేక నిలుస్తుందని అన్నారు పకృతిని దైవంగా పూజించి పండుగ బతుకమ్మ నిలుస్తుంది ఇలాంటి పనులు నిర్వహించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలుపవచ్చు అని తెలిపారు. తోటి ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడి, పాడి బతుకమ్మ పండుగ సంబరాలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర కుమార్ డి ఈ,జాకీర్ హలీ ఏఈ, మయుద్ ఏఈ, అశోక్, మహేష్, ఉదయ్ కుమార్, కవిత, సవిత, శైలజ, మౌనిక తదితరులు పాల్గొన్నారు

## అజిలాపురంలో సద్దుల బతుకమ్మ ఉత్సవాలు



**మర్రిగూడ ప్రభాతవార్త 29** నల్గొండ జిల్లా గట్టుప్పల మండలంలోని అజిలాపురం గ్రామంలో ఈరోజు సద్దుల బతుకమ్మ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ మహిళలు, యువతీయువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. సాంప్రదాయ బతుకమ్మ పాటలతో, పూలతో అలంకరించిన బతుకమ్మలతో మహిళలు ఘనంగా వేడుకలు జరిపారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నారోజు కుమారస్వామి, పంగ యాదయ్య, అవాంఛల దామోదర్, పంగ లక్ష్మణ్ తదితరులు పాల్గొని గ్రామస్తులతో కలిసి అమ్మవారిని దర్శించారు.

## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

**ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుక సంబరాలు**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 29 (ప్రభాత సూర్య) :** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ఈ పండగను సోమవారం కుత్బుల్లాపూర్ నియోజవర్గం, గాజుల రామారం డివిజన్ పరిధిలోని లెవీన్ నగర్ ఏ బ్లాక్ రోడ్ నెంబర్ 4 గల్లి మహిళల ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ వేడుక అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లెనిన్ నగర్ మహిళలు తిరొక్క పూలతో బతుకమ్మను తీర్చిదిద్ది ఇంటిల్లిపాది సంబరంగా జరుపుకునే ప్రకృతి పండుగని, రకరకాల పూలతో ఈ తొమ్మిది రోజులపాటు ముస్తాబయ్యే బతుకమ్మ సాక్షాత్తు అమ్మవారి స్వరూపమేనని ఆటపాటలతో ఘనంగా నిర్వహించారు. వందల ఏళ్ల నుంచి మన ఆడబిడ్డలు ఘనంగా జరుపుకుంటున్న బతుకమ్మ పండుగను తెలంగాణ



రాష్ట్రం ఏర్పాటనాటి నుండి ఓ వేడుకగా జరుపుకుంటున్నామని అన్నారు. ప్రతి ఏడాది మహిళలంతా ఒక దగ్గర కలిసి ఉత్సాహంగా జరుపుకునే బతుకమ్మ పండుగను జరుపుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలు...



**బతుకమ్మ ఆటపాటలతో ఆకట్టుకున్న సద్దుల బతుకమ్మ సంబరాలు...**

శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక గా నిలిచిన సద్దుల బతుకమ్మ పండుగను మహిళలు సోమవారం పాపిరెడ్డి నగర్ జగదిరిగుట్ట రోడ్ నెంబర్ 16 బ్లాక్ లో టీమ్ రాకేష్,శివ, సందీప్ రెడ్డి , ప్రణవ్ మరియు మహాబాల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో వేడుకలలో మహిళలు పలు రకాల తీరక్క పూలతో బత్తుకమ్మలను పేర్చి మహాబాల ఆధ్వర్యంలో శ్రీ దుర్గా అమ్మవారి ప్రతిష్ట మండపం వద్ద బతుకమ్మలను నిలిపి బతుకమ్మ పాటలను పాడి, ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో మహాబాల కమిటీ సభ్యులు, కాలనీ కమిటీ సభ్యులు కాలనీ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సద్దుల బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాకేష్,శివ, సందీప్ రెడ్డి , ప్రణవ్ తదితరులు పాల్గొన్నారు.

## త్రిశక్తి అమ్మ ఆలయంలో తులాభారాలు, అక్షరాభ్యాసాలు

**కోరుట్ల :** తెలంగాణకే తలమానికంగా కోరుట్లలో కొలువు దీరిన త్రిశక్తి అమ్మవారి ఆలయంలో తులాభారాలు,సామూహిక అక్షరాభ్యాసాలు అత్యంత వైభవంగా నిర్వహించగా ఆలయానికి భక్తులు పోటెత్తారు. కోరుట్ల పట్టణ గణేష్ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి అమ్మ వారి ఆలయనీలో సేవా సమితి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం తులాభారాలు, అక్షర అభ్యాసాలు అంగరంగవైభవంగా కొనసాగాయి. మొట్టమొదటగా జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని వేంపల్లి వెంకటరావు పేట ప్రభుత్వ పాఠశాల ఫిజికల్ డైరెక్టరైన రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామానికి చెందిన భోగ రాజశేఖర్ – తేజస్విని దంపతుల కుమారుడు షహిష్ణవ్ తులాభారంతో మొదలై కోరిన కోర్కెలు తీర్చే భక్తులకు కొంగుబంగారమైన బెల్లంతో తులాభారాలు చేపట్టి అక్షర అభ్యాసాలు చేయించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు తులాభారం కొంగుబంగారాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గా మండలి త్రిశక్తి ఆలయ సేవా సమితి అధ్యక్షులు కటుకం గణేష్, గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, ఉపాధ్యక్షులు ఎలిగేటి సుమన్, ప్రధాన కార్యదర్శి వడ్లకొండ శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మామిడిపల్లి రమేష్, కోశాధికారి అడువాల ప్రభాకర్, త్రిశక్తి అమ్మ వారి సేవా సమితి సభ్యులు కటుకం గంగారాం, పసులోటి వెంకటేశం, శంకర్, చింత కృష్ణ, చింత లక్ష్మీనారాయణ, గోపాల్, కటుకం రాజశేఖర్, కట్ట ప్రవీణ్ తదితరులలతో పాటు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని త్రిశక్తి అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.

## గ్రీవెన్స్ డే : బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**జగిత్యాల :** బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అధికారులకు ఆదేశించారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో ఎస్పీ స్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## పవిత్రమైన పండగల వేళ ఎలక్షన్ ట్రైనింగ్ క్యాంపులు తగదు

**రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని తప్పు పట్టిన విశ్వహిందూ పరిషత్**
**ఏ హిందూ వ్యతిరేక చర్య అని ఆరోపణ**

**హైదరాబాద్ :** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఉపాధ్యాయ, ఉద్యోగులందరినీ ట్రైనింగ్ క్యాంపులకు రావాలని ఆగమేఘాలపై ఆదేశాలు జారీ చేయడం సరైన నిర్ణయం కాదని విశ్వహిందూ పరిషత్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. 29వ తేదీన మూల నక్షత్రం, అమ్మవారికి పవిత్రమైనటువంటి శుభదినం కావడం ... అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర అధికారిక పండుగ అయిన బతుకమ్మ సంబరాలు జరుగుతున్న శుభ సందర్భంగా వాటన్నిటిని రద్దు చేసుకొని ట్రైనింగుకు రావాలని ఆదేశాలు జారీ చేయడం తగదని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి ఎలక్షన్ కమిషన్ తీరును తప్పుపట్టారు. ఇది హిందూ వ్యతిరేక చర్య అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలక్షన్లు నిర్వహించుకోవాల్సిందేనని, అయితే పండగ తర్వాత వారికి ట్రైనింగ్ ఇస్తే సరిపోతుందని అభిప్రాయపడ్డారు. ఇప్పటికే ఉద్యోగులు, మహిళలు అందరు కూడా సెలవుల రీత్యా వారి వారి స్వగ్రామాలకు వెళ్లారని అన్నారు. బంధుమిత్రులతో కుటుంబమంతా సంతోషంగా పండగలు చేసుకునే మూడ్ (ఆలోచన) లో ఉన్నారని చెప్పారు. అయితే ఇప్పటికిప్పుడు పండుగలు, బతుకమ్మ సంబరాలు వాయిదా వేసుకుని ట్రైనింగ్ కు రావాలని ఎలక్షన్ కమిషన్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం ఏమాత్రం సరికాదని బాలస్వామి విమర్శించారు.

## దసరా ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం



**గట్టుప్పల్: ప్రభాతవార్త 29** అక్టోబర్ 3న గట్టుప్పల్‌లో జరగబోయే దసరా ఉత్సవాలకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భాస్కర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ భాస్కర్ ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ భాస్కర్ మాట్లాడుతూ, గట్టుప్పల్ ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో దసరా మహెూత్సవాలను నిర్వహిస్తున్నారని, ఎమ్మెల్యే గారి హాజరుతో ఉత్సవాలకు మరింత విశిష్టత చేకూరుతుందని తెలిపారు.

## మునుగోడు మండల పెన్షనర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక



**మునుగోడు,సెప్టెంబర్ 29( ప్రభాకర్ సూర్య):** : మునుగోడు మండల పెన్షనర్ల సంఘం నూతన కమిటీ సోమవారం ఎన్నుకోవడం జరిగింది..అధ్యక్షుడిగా కొండోజు పుల్లయ్య ,ప్రధాన కార్యదర్శిగా గాదరి శరణార్థి,కోశాధికారిగా నకిరేకంటి అంజయ్య, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎం సీతారాములు, కే రంగారెడ్డి,అంజమ్మ, డీ సాయిలు,జీ యాదగిరిరెడ్డి,ఎన్ ఎల్లయ్య లు నూతన కమిటీలో ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికయిన వారికి శుభాకాంక్షలు తెలిపారు..నూతనంగా ఎన్నిక అయిన అధ్యక్షుడు మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు..ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## సంస్కృతి సంప్రదాయాలు ప్రతీక బతుకమ్మ

**– ఆర్ అండ్ బి ఈఈ శ్రీధర్ రెడ్డి**



**నల్గొండ సెప్టెంబర్ 29 ప్రభాత సూర్య** నల్గొండ పట్టణం ఎన్జీ కళాశాల మైదానంలో బతుకమ్మ పండుగ ఉత్సవాల భాగంగా సోమవారం సద్దుల బతుకమ్మను ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆర్ అండ్ బి శాఖ ఈఈ కే శ్రీధర్ రెడ్డి మాట్లాడారు తెలంగాణ మహిళల ఆత్మీయత ఆధ్యాత్మికత సాంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రత్యేక నిలుస్తుందని అన్నారు పకృతిని దైవంగా పూజించి పండుగ బతుకమ్మ నిలుస్తుంది ఇలాంటి పనులు నిర్వహించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలుపవచ్చు అని తెలిపారు. తోటి ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడి, పాడి బతుకమ్మ పండుగ సంబరాలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర కుమార్ డి ఈ,జాకీర్ హలీ ఏఈ, మయుద్ ఏఈ, అశోక్, మహేష్, ఉదయ్ కుమార్, కవిత, సవిత, శైలజ, మౌనిక తదితరులు పాల్గొన్నారు

## నర్సాపూర్ బస్టాండ్ లో ప్రయాణికులకు డ్రగ్స్, మత్తు పదార్థాలపై అవగాహన

**సెల్ ఫోన్ చోరీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**నర్సాపూర్ ఎస్సై రంజిత్ కుమార్**




**ప్రభాతసూర్య సంగారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 29:**మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని బస్టాండ్ లో ప్రయాణికులకు మత్తు పదార్థాలపై, దొంగతనాల పైన నర్సాపూర్ పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రంజిత్ కుమార్ మాట్లాడుతూ ప్రయాణికులకు పలు సూచనలు చేస్తూ బస్సులో ప్రయాణించే సమయంలో తోటి ప్రయాణికులు ఎవరైనా హనుమనాస్పదంగా కనిపిస్తే 100కు డయల్ చేసి పోలీసులకు ఇన్ఫర్మేషన్ ఇవ్వవలసిందిగా తెలిపారు. అలాగే ప్రయాణించే క్రమంలో తోటి ప్రయాణికులు ఎవరైనా ఏదైనా తినమని ఇస్తే తీసుకొని తినవద్దని హెచ్చరించారు. అలాగే బస్సులో ప్రయాణించే క్రమంలో సెల్ ఫోన్లు పైన జేబులో పెట్టుకొని ప్రయాణించవద్దని పలు రకాల సూచనలు తెలిపారు. బస్టాండ్ ఆవరణలో పోలీసు క్లూస్ టీం,జాగిలాలతో తనిఖీలు నిర్వహించారు.

## శివన్నగూడెం దళితవాడలో బతుకమ్మ సంబరాలు



**మర్రిగూడ ప్రభాత సూర్య 29** నల్గొండ జిల్లా మర్రిగూడ మండలం శివన్నగూడెం గ్రామంలోని దళితవాడలో బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. పూలతో అల్లిన బతుకమ్మను గ్రామ దళిత మహిళలు శ్రద్ధా భక్తులతో అలంకరించి పాటలు పాడుతూ ఊరంతా సంబరాలు జరిపారు. సంబరాలలో యువకులు, చిన్నారులు, పెద్దలు అందరూ కలిసి ఈ వేడుకను ఉత్సాహంగా జరిపారు. గ్రామ పెద్దలు పాల్గొని బతుకమ్మ పండుగ ప్రాధాన్యం, సాంప్రదాయ విలువలను వివరించారు.

## పోటీ చేయడానికి వీరు అనర్హులు!

తెలంగాణలో స్థానిక సమరానికి నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేయడంతో పల్లెల్లో రాజకీయ వేడి రాజుకుంది. అయితే, ఈ ఎన్నికల్లో పోటీ చేయాలనుకుంటున్న ఎంతోమంది ఆశావహులను 'ముగ్గురు పిల్లల' నిబంధన తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. ఎన్నికల ప్రకటనతో సంతోషించాలో, ఈ నిబంధన చూసి నిరాశ చెందాలో తెలియని గందరగోళంలో పలువురు నేతలు ఉన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన ప్రకటన ప్రకారం, ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలను నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. షెడ్యూల్ విడుదలతో గ్రామాల్లో రాజకీయ సమీకరణాలు వేగవంతమయ్యాయి. అయితే, పోటీకి సిద్ధమవుతున్న వారిని పాత నిబంధన ఒకటి వెంటాడుతోంది. ప్రస్తుతం తెలంగాణలో అమల్లో ఉన్న పంచాయతీరాజ్ చట్టం ప్రకారం, ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారు స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడానికి అనర్హులు. ఈ నిబంధన కారణంగా చాలా మంది నాయకులు పోటీకి దూరంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు, పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు ప్రభుత్వం ఈ నిబంధనను ఇప్పటికే రద్దు చేసింది. కానీ, తెలంగాణలో మాత్రం పాత నిబంధనే కొనసాగుతుండటం గమనార్హం.

ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో, ఈ 'ముగ్గురు పిల్లల' నిబంధనపై ప్రభుత్వం ఏమైనా స్పష్టత ఇస్తుందా? అని ఆశావహులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం ఈ నిబంధనను సడలిస్తే ఎంతోమందికి అవకాశం లభిస్తుందని, లేకపోతే అనర్హత వేటు తప్పదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంపై ప్రభుత్వం త్వరలో ఒక నిర్ణయం తీసుకోవచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## స్థానిక సమరానికి బీజేపీ సై..


-మొదటిపేజీ తరువాయి



స్థానిక ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్రపతి, గవర్నర్ల పేర్లతో ఇప్పటివరకు ఎన్నికలను అనవసరంగా ఆలస్యం చేసిందని రాంచందర్ రావు విమర్శించారు. పదేళ్ల కేసీఆర్ పాలనతో ప్రజలు విసిగిపోయారని, ఇప్పుడు రెండేళ్లలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా పూర్తి విరక్తితో ఉన్నారని ఆయన ఆరోపించారు. తమ పార్టీ విజయానికి బలమైన పునాదులు ఉన్నాయని రాంచందర్ రావు తెలిపారు. ప్రస్తుతం బీజేపీకి 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలతో పాటు ముగ్గురు ఎమ్మెల్సీలు ఉన్నారని గుర్తుచేశారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు తాను ఇప్పటికే 23 జిల్లాల్లో యాత్రలు పూర్తి చేశానని, మరో నాలుగు జిల్లాల పర్యటన మిగిలి ఉందని వివరించారు. ప్రజల నాడిని బట్టి చూస్తే, స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ స్థానాలను బీజేపీ కైవసం చేసుకోవడం తథ్యమని ఆయన జోస్యం చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఈరోజు విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం, రాష్ట్రంలో మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ తర్వాత గ్రామ పంచాయతీలకు సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించనున్నారు.

# మోగిన నగారా

హైదరాబాద్ : తెలంగాణలో స్థానిక ఎన్నికల నగారా మోగింది. రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక సంస్థల ఎన్నికలకు షెడ్యూల్ విడుదల చేసింది. పంచాయతీరాజ్‌శాఖ నుంచి రిజర్వేషన్ల సమాచారం అందడంతో ఎన్నికల నిర్వహణకు మార్గం సుగమం అయింది. హైకోర్టు ఆదేశాలతో ఎన్నికలకు న్యాయపరమైన ఆటంకాలు లేకుండా విస్తృతస్థాయిలో చర్చించిన తరువాత సోమవారం నాడు ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. 31 జిల్లాలు, 565 మండలాలలో ఎన్నికలు నిర్వహిస్తామని తెలంగాణ ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. 5749 ఎంపీటీసీ, 565 జడ్పీజీసీ స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. ఎంపీటీసీలకు 15302 , 31 వేల 377 పోలింగ్ బూత్ లు ఏర్పాటు, 12733 గ్రామ సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేశారు.




**అక్టోబర్ 9న ఎన్నికల నోటిఫికేషన్**

రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. అదే విధంగా మూడు విడతల్లో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నామని ఎన్నికల కమిషనర్ తెలిపారు. మొదట ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించి.. ఆ తర్వాత వార్డులు, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నారు. అక్టోబర్ 9వ తేదీ నుంచి ఎన్నికల ప్రక్రియ మొదలవుతుంది. అదేరోజు నామినేషన్లు ప్రారంభం అవుతాయని ఈసీ తెలిపారు. మొత్తం 5 ఫేజ్ లుగా ఎన్నికలు జరుగుతాయి. అక్టోబర్ 23న ఎన్నికలు, రెండో ఫేజ్ 27న ఎన్నికలు నిర్వహించనున్నారు.

**తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల, ముఖ్యమైన తేదీలివే**

**3 విడతల్లో పంచాయతీ ఎన్నికలు**

గ్రామ పంచాయతీలకు ఫేజ్ 1 అక్టోబర్ 17న నామినేషన్లు ప్రారంభం కాగా, ఎన్నికలు అక్టోబర్ 31న జరగనున్నాయి. అదే రోజు ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. రెండో ఫేజ్ 21న నామినేషన్లు ప్రారంభం కాగా, నవంబర్ 4న ఎన్నికలు నిర్వహించి అదే రోజు ఫలితాలు వెల్లడిస్తారు. మూడో ఫేజ్ అక్టోబర్ 25న నామినేషన్లు మొదలుకాగా, నవంబర్ 8న ఎన్నికలు నిర్వహించి, ఓట్లు లెక్కించి ఫలితాలు వెల్లడించనున్నారు. నవంబర్ 11న ఎన్నికల ప్రక్రియ ముగియనుందని ఈసీ తెలిపారు.

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ – ఫేజ్ 1
అక్టోబర్ 9 – ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్
అక్టోబర్ 9 – అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 11 – నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 12 – నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 15 – నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు
అక్టోబర్ 23 – ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు తొలివిడత ఎన్నికలు
నవంబర్ 11 – ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల షెడ్యూల్ – ఫేజ్ 2
అక్టోబర్ 13 – ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్
అక్టోబర్ 13 – అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 15 – నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 16 – నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 19 – నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు
అక్టోబర్ 27 – ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు రెండో విడత ఎన్నికలు
నవంబర్ 11 – ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

గ్రామ సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ – ఫేజ్ 1
అక్టోబర్ 17 – గ్రామ సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్
అక్టోబర్ 17 – అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 19 – నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 20 – నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 23 – నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు
అక్టోబర్ 23 – సర్పంచ్ స్థానాలకు అభ్యర్థుల జాబితా
అక్టోబర్ 31 – ఎన్నికలు, ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

గ్రామ సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ – ఫేజ్ 2
అక్టోబర్ 21 – గ్రామ సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్
అక్టోబర్ 21 – అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 23 – నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 24 – నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 27 – నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు
అక్టోబర్ 27 – సర్పంచ్ ఎన్నికలు రెండో విడత అభ్యర్థుల జాబితా
**నవంబర్ 4 – ఎన్నికలు, ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన**

**గ్రామ సర్పంచ్ ఎన్నికల షెడ్యూల్ – ఫేజ్ 3**
అక్టోబర్ 25 – గ్రామ సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్
అక్టోబర్ 25 – అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం
అక్టోబర్ 27 – నామినేషన్ల దాఖలు తుది గడువు
అక్టోబర్ 28 – నామినేషన్ల పరిశీలన
అక్టోబర్ 31 – నామినేషన్ల ఉపసంహరణ తుది గడువు
అక్టోబర్ 31 – సర్పంచ్ ఎన్నికలు మూడో విడత అభ్యర్థుల జాబితా
నవంబర్ 8 – ఎన్నికలు, ఓట్ల లెక్కింపు, ఫలితాలు ప్రకటన

# 42 శాతం రిజర్వేషన్ వల్ల ఎవ్వరికి నష్టం రాదు

-మొదటిపేజీ తరువాయి

అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి న్యాయపరంగా, చట్టపరంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని మంత్రి తెలిపారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లకు ప్రతిపక్ష పార్టీలు మద్దతు ఇచ్చాయని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు మాట మార్చకుండా సహకరించాలని ఆయన కోరారు. అందరి మద్దతుతోనే స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం ముందుకు వెళుతుందని ఆయన స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని న్యాయస్థానంలో కూడా ప్రస్తావిస్తామని ఆయన అన్నారు

**రూ. 5కే భోజనం**

గరీబి హటావో అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు కృషి చేసిన ఇందిరమ్మ స్ఫూర్తితో ఆకలి బాధలు లేని హైదరాబాద్ లక్ష్యంగా ఇందిరమ్మ క్యాంటీన్ లు ఏర్పాటు చేసామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మోతినగర్, ఖైరతాబాద్ మింట్ క్యాంపస్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ లను మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. హైదరాబాద్ నగరవాసులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్‌న్యూస్ చెప్పింది నగరం కొత్తగా మరికొన్ని ఇందిరమ్మ క్యాంటీన్‌లను అందుబాటులోకి తీసుకొచ్చింది. మోతినగర్, ఖైరతాబాద్ మింట్ క్యాంపస్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ లను మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, జోనల్ కమిషనర్ లు బోర్కడే



హేమంత్ సహదేవ్ రావు , అనురాగ్ జయంతి, అదనపు కమిషనర్ లు రఘు ప్రసాద్, పంకజ, స్థానిక కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ క్యాంటీన్ లలో లబ్ధిదారులకు సబ్సిడీతో రూ.5కే అల్పాహారం, రూ.5, భోజనం అందించబడుతుంది. జీహెచ్ఎంసీ ఒక్కో అల్పాహారం పై రూ.14, భోజనంపై రూ.24.83 ఖర్చు చేయనుంది. దీంతో ప్రతి లబ్ధిదారునికి నెలకు సగటున సుమారు రూ.3 వేల వరకు ఆర్థిక ప్రయోజనం కలగనుంది. వీటి నిర్వాహణ బాధ్యతను హరే కృష్ణ హరే రామ పౌండేషన్ వీటి చూస్తుంది. ఇందిరమ్మ క్యాంటీన్ ల ద్వారా ఉదయం అందించే అల్పాహారం, మధ్యాహ్న భోజనంతో హైదరాబాద్ లో పేదలు, అడ్డా కూలీలు, ఆటో డ్రైవర్లు, చిరు వ్యాపారులు, అల్పదాయ వర్గాల వారు, నిరుద్యోగులకు ప్రయోజనం కలగనుంది. ఈ నూతన ఇందిరమ్మ క్యాంటీన్ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ విజయలక్ష్మి, ఎంపీ, ఎమ్మెల్యే, జీహెచ్ఎంసీ అధికారులు లబ్ధిదారులకు స్వయంగా అల్పాహారం వడ్డించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు, లబ్ధిదారులతో కలిసి భోజనం చేశారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గరీబి హటావో అనే నినాదంతో పేదరిక నిర్మూలనకు ఇందిరమ్మ కృషి చేశారన్నారు. ప్రజల ఆశీస్సుల వల్ల ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పేదల అభివృద్ధి, సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నామని చెప్పారు. ఒక్క హైదరాబాద్ నగరంలోని 60 వేలకు పైగా రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందించామన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తిగా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఇందిరమ్మ క్యాంటీన్ లను కూడా ప్రారంభించామని తెలిపారు. ఇప్పటి నుంచి ఇందిరమ్మ క్యాంటీన్ లలో రూ.5కే అల్పాహారం కూడా అందిస్తామన్నారు. తర్వాత మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ.. పేదలకు, అల్పాదాయ వర్గాలకు ఇందిరమ్మ క్యాంటీన్ లు ఎంతో ప్రయోజనకరమన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో త్వరలో 150 ఇందిరమ్మ క్యాంటీన్ లు ప్రారంభించబోతున్నామని తెలిపారు. మహిళలను ప్రోత్సహిస్తూ స్వయం సహాయక సంఘాలకు (ాఉఊఉ) క్యాంటీన్ లు కేటాయిస్తామని చెప్పారు. అనంతరం ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. మింట్ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ క్యాంటీన్ అందరికీ చేరువగా ఉందన్నారు. పేదలు, అల్పదాయ వర్గాలకు ప్రయోజనకారిగా ఉందన్నారు. అలాగే ఇందిరమ్మ క్యాంటీన్ ల నిర్వహణ బాధ్యతలను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాలని ఎమ్మెల్యే దానం నాగేందర్ కోరారు.

## బాకీ కార్డుతో రేవంత్ సర్కార్‌ను భరతం పడతాం

-మొదటిపేజీ తరువాయి

జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ప్రదీప్ చౌదరి, కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. తాము ఇచ్చిన హామీలను ప్రజలు మరిచిపోయారన్న భ్రమల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారని కానీ ప్రజలకు అన్నీ గుర్తున్నాయని తెలిపారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలను గుర్తుచేయడానికే 'కాంగ్రెస్ బాకీ కార్డు' ఉద్యమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభయహస్తం ఆ పార్టీ పాలిట భస్మాసుర హస్తంగా మారిందని విమర్శించారు. ఈ బాకీ కార్డే కాంగ్రెస్ పతనాన్ని శాసిస్తుందన్నారు. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయించుకున్నట్టుగా, హైదరాబాద్ నగరం సమస్యలతో ఆగమాగం అవుతుంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త నగరం కడతానంటూ ఊదరగొట్టే ఉపన్యాసాలు ఇస్తున్నారని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రేవంత్ ప్రభుత్వ అసమర్థతతో హైదరాబాద్‌లో చెత్త తీసేవారు కరువయ్యారని, డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని, వీధి దీపాలు వెలగడం లేదని మండిపడ్డారు. ఉన్న నగరాన్ని ఉద్ధరించలేని వారు కొత్త నగరం కడతామని ఫోజులు కొట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు నిర్మిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ఇటుక కూడా పేర్చలేదని, కనీసం ఉన్న రోడ్లను కూడా సరిగా నిర్వహించడం లేదని విమర్శించారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు, వృద్ధులు, నిరుద్యోగులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో ఎరువుల కోసం రైతులు యుద్ధాలు చేసే దుస్థితి ఉండేదని, నేడు మళ్లీ అవే రోజులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువుల కోసం క్యూలైన్లలో చెప్పులు పెట్టే, ప్రాణాలు కోల్పోయే దారుణ పరిస్థితులు నెలకొన్నాయని విమర్శించారు. తెలంగాణ ప్రజలంతా మార్పు కోరుకుంటున్నారని, తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని ఆకాంక్షిస్తున్నారని చెప్పారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మాగంటి గోపీనాథ్ నాయకత్వంలో హైదరాబాద్‌లో కాంగ్రెస్‌కు ఒక్క సీటు కూడా దక్కలేదని గుర్తుచేశారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఆయన సతీమణి మాగంటి సునీతను ప్రజలు బంపర్ మెజారిటీతో గెలిపించడం ఖాయమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రదీప్ చౌదరి వంటి ప్రజాబలం ఉన్న నాయకుల చేరికతో బీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. తెలుగువారి ఖ్యాతిని యావత్ భారతదేశానికి చాటిచెప్పింది ఎన్టీఆర్ అయితే, తెలంగాణ అస్తిత్వ పతాకాన్ని, సత్తాను హిమాలయాల స్థాయిలో ఎగరేసింది కేసీఆర్ అని కేటీఆర్ కొనియాడారు. 14 ఏళ్లు అలుపెరగని పోరాటం చేసి సాధించుకున్న రాష్ట్రాన్ని, పదేళ్ల పాలనలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత కేసీఆర్‌దేనని స్పష్టం చేశారు.

## స్థానిక ఎన్నికలకు సంక్షేమ పథకాలే మా బలం

హైదరాబాద్ : స్థానిక ఎన్నికలకు సంక్షేమ పథకాలే మా బలం భట్టి విక్రమార్కడిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల మనసు గెలుచుకున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక, పరిపాలనా వ్యవస్థలు దెబ్బతిన్నాయని విమర్శిస్తూ, వాటిని సరిచేస్తామని చెప్పారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించామన్నారు. 60,000 ఉద్యోగాలు, 21 వేల కోట్ల రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్తు, బోనస్, ఇళ్లు, ఉచిత బియ్యం పంపిణీ, మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం, వడ్డీలేని రుణాలు వంటి పథకాలను వివరించారు.

## తెలంగాణ బతుకమ్మకు రెండు గిన్నిస్ రికార్డులు..



-మొదటిపేజీ తరువాయి

చేసుకుంది. అతిపెద్ద జానపద నృత్యంగా తెలంగాణ బతుకమ్మ ఒక గిన్నిస్ రికార్డు సాధించింది. మరో రికార్డుగా 66.5 అడుగుల భారీ బతుకమ్మ చుట్టూ ఒకేసారి 1,354 మంది మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆడి మరో గిన్నిస్ రికార్డు క్రియేట్ చేశారు. ఈ మేరకు తెలంగాణ బతుకమ్మ వేడుకకు 2 గిన్నిస్ రికార్డులు దక్కాయి. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోకి బతుకమ్మ వేడుక నమోదైంది. పది వేల మంది మహిళలు బతుకమ్మ చుట్టూ తిరుగుతూ.. పాటలు పాడుతుండగా గిన్నిస్ బుక్ ప్రతినిధులు వివరాలను నమోదు చేసుకుని ఫలితాన్ని ప్రకటించారు. ఒకేసారి పది వేల మందితో బతుకమ్మ ఆడించి గిన్నిస్ రికార్డుల్లో స్థానం దక్కించుకోవడమే లక్ష్యంగా మహా బతుకమ్మ కార్యక్రమం కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. ఈ మేరకు అధికారుల అంచనాలను మించి మహా బత్తుకమ్మ రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది.

ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. బతుకమ్మ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పామన్నారు. బతుకమ్మ అంటే విమలక్క, విమలక్క అంటే బతుకమ్మ అని వ్యాఖ్యానించారు. బతుకమ్మ గిన్నిస్ బుక్ రికార్డ్ కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. ఆడబిడ్డలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. గల్లి నుంచి గ్లోబల్ వరకు ఏదైనా సాధిస్తామని తెలంగాణ మహిళలు చాటారని మంత్రి సీతక్క అన్నారు. మహిళలు ఏరంగంలోనైనా ముందడుగు వేస్తారని, రెండు నెలల కృషితో కార్యక్రమం విజయవంతమైందని చెప్పారు. మరోవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళలకు సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతిని, పూలను పూజించే గొప్ప సంస్కృతికి తెలంగాణ నెలవు అని పేర్కొన్నారు. కష్టసుఖాలను పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండగ నిదర్శనమని చెప్పారు. ప్రకృతి పరిరక్షణకు ప్రజాప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు.

## సరస్ మేళా.. గ్రామీణ స్ఫూర్తికి అద్దం పడుతోంది: గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



హైదరాబాద్: శిల్పారామం పక్కన ఉన్న 'ఇందిరా మహిళా శక్తి బజార్'లో కొనసాగుతున్న సరస్ మేళాను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడున్న స్టాళ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. "మహిళా స్వయం సహాయక బృందాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్టాళ్లు బాగున్నాయి. గ్రామీణ ప్రాంతాల స్ఫూర్తి, మార్కెటింగ్ ఇన్నోవేషన్‌కు ఈ మేళా అద్దం పడుతోంది. 20కిపైగా రాష్ట్రాల ప్రతినిధులు ఏర్పాటు చేసిన 150కిపైగా స్టాళ్లు తమ ప్రత్యేకతను చాటుకుంటున్నాయి. తెలంగాణలోని నకాశీ చిత్రకళ నుంచి ఒడిశా పట్టచిత్రాల వరకు అన్నీ ఇక్కడ లభిస్తున్నాయి. మేళాను చక్కగా నిర్వహిస్తున్నారు. 'ఇందిరా మహిళా శక్తి' నినాదం ద్వారా 65 లక్షల మంది మహిళలు సంఘటితమవుతున్నారు. తెలంగాణలో మహిళా సాధికారత అనేది ఉద్యమంలా ముందుకు సాగడం సంతోషంగా ఉంది. నేను గతంలో పోచంపల్లిని సందర్శించాను. అక్కడ లభించేవి కేవలం చీరలు, దుస్తులే కావు.. తెలంగాణ చరిత్ర సంస్కృతి" అని గవర్నర్ పేర్కొన్నారు. ఈశాన్య రాష్ట్రాల నుంచి వచ్చి స్టాళ్లు ఏర్పాటు చేసిన నిర్వాహకులను గవర్నర్ అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. అంతకుముందు మంత్రి సీతక్క గవర్నర్‌కు ఘనంగా స్వాగతం పలికారు. మహిళా కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్ పాల్గొన్నారు.

# టీవీకే పార్టీనే పవర్ కట్ చేయమని కోరింది



**ఇంటర్నెట్ డెస్క్:** కరూర్ జిల్లాలో టీవీకే వ్యవస్థాపకుడు విజయ్ ప్రచార ర్యాలీలో తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే. దీనిలో కుట్ర కోణం ఉందని, విజయ్ ర్యాలీకి వచ్చిన తర్వాత కొంత సమయం పాటు విద్యుత్తు సరఫరా నిలిచిపోయిందని చేసిన ఆరోపణలపై తమిళనాడు విద్యుత్తు బోర్డు స్పందించింది. విజయ్ ర్యాలీ సందర్భంగా తాత్కాలికంగా విద్యుత్తు సరఫరా ఆపేయాలని టీవీకేనే తమకు వినతిపత్రం ఇచ్చిందని ఆ రాష్ట్ర విద్యుత్తు బోర్డు చీఫ్ ఇంజినీర్ రాజ్యలక్ష్మి ధ్రువీకరించారు. అయితే అందుకు తాము అంగీకరించలేదని వెల్లడించారు. సెప్టెంబర్ 27, 2025 రాత్రి ఈ రోడ్డులోని వేలుసామిపురం వద్ద భారీ జనసమూహం ఉంటుందని అంచనా వేస్తూ.. టీవీకే నుండి లేఖ అందిందని విద్యుత్తు బోర్డు చీఫ్ ఇంజినీర్ రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. అందులో ప్రజల భద్రతను దృష్టిలోఉంచుకొని.. విజయ్ మాట్లాడుతున్న సమయంలో కొంతసేపు విద్యుత్తు సరఫరాను నిలిపివేయాలని కోరారన్నారు. కానీ ఆ అభ్యర్థనను తాము తిరస్కరించామన్నారు. ఈ విషయంపై ఇప్పటికే తమిళనాడు ప్రభుత్వం స్పందిస్తూ.. తొక్కిసలాట జరిగిన వేదిక వద్ద కరెంటు కోత లేదని తెలిపింది. ఆ పార్టీ ఏర్పాటుచేసిన జనరేటర్లలో సమస్య కారణంగా కొన్ని లైట్లు మసకబారాయని జిల్లా కలెక్టర్ వివరణ ఇచ్చారు.

**టీవీకే నాయకులపై కేసు నమోదు**

అయితే ఘటన అనంతరం టీవీకే మాత్రం దీనిలో కుట్ర కోణం ఉందని ఆరోపించింది. తమ నేత విజయ్ ర్యాలీ వేదికకు చేరుకున్నప్పుడు విద్యుత్ సరఫరా నిలిపివేశారని పేర్కొంది. దీంతో అభిమానులు ఆయన్ను చూసేందుకు ముందుకుకదిలారని.. ఈక్రమంలోనే తొక్కిసలాట జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. తొక్కిసలాటకు ముందు కొంతసేపు కరెంటు సరఫరా నిలిచిపోయినట్లు పలువురు ప్రత్యక్షసాక్షులు చెప్తున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది.

**కావాలనే విజయ్ ఆలస్యంగా వచ్చారు**

**కరూర్ తొక్కిసలాటపై ఎఫ్ఐఆర్**

చెన్నై: కరూర్‌లో టీవీకే అధ్యక్షుడు విజయ్ ప్రచారసభలో శనివారం రాత్రి జరిగిన తొక్కిసలాటలో 41 మంది ప్రాణాలు కోల్పోయారు విజయ్ ఉద్దేశపూర్వక రాజకీయ బలప్రదర్శన వల్లే ఈ దుర్ఘటన చోటుచేసుకుందని పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం.. "విజయ్ ర్యాలీ శనివారం ఉదయం 9 గంటలకే ప్రారంభం కావాల్సి ఉంది. 11 గంటలకు భారీ ఎత్తున జనం తరలివచ్చారు. మధ్యాహ్నం ఆయన అభిమానులను ఉద్దేశించి మాట్లాడాల్సి ఉంది. కానీ ఆయన సాయంత్రం ఏడు గంటలకు వచ్చారు. భారీ జనసందోహాన్ని చూపించేందుకే ఉద్దేశపూర్వకంగా ఆయన ఆలస్యంగా వచ్చారు. దానివల్ల ప్రజలు అలా ఎండలో నిల్చొని అలసిపోయారు. విజయ్ వస్తోన్న బస్ షెడ్యూల్‌కు భిన్నంగా పలుచోట్ల ఆగింది. వాటికి ఎలాంటి అనుమతి లేదు. అది అలా ఆగడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అక్కడ గుమిగూడిన వారికి ఆహారం, మంచినీళ్లు, ఇతర సౌకర్యాలు అందుబాటులో లేవంటూ వచ్చిన హెచ్చరికలను నటుడితో పాటు సీనియర్ నాయకుడు ఎన్ ఆనంద్ విస్మరించారు. ఇక ఏడు గంటలకు విజయ్ వచ్చే సరికి ఆ జనసమూహాన్ని నిర్వహించడం కష్టమైపోయింది. అది తొక్కిసలాటకు దారితీసింది" అని ఎఫ్ఐఆర్‌లో పోలీసులు పేర్కొన్నారు. పార్టీ జిల్లా సెక్రటరీ మథియాళన్, స్టేట్ జనరల్ సెక్రటరీ ఆనంద్, స్టేట్ జాయిట్ సెక్రటరీ సీటీఆర్ నిర్మల్ కుమార్ పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ఈ తొక్కిసలాటకు సంబంధించి సోషల్ మీడియాలో షేర్ అయిన వీడియోలను పోలీసులు పరిశీలిస్తున్నారని సమాచారం. తప్పుడు సమాచారవ్యాప్తి వల్ల ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసేందుకే ఆ పరిశీలన అని తెలుస్తోంది. ఈ దుర్ఘటనలో కుట్రకోణం ఉందని, స్వతంత్ర దర్యాప్తు జరపాలంటూ టీవీకే మద్రాస్ హైకోర్టు ను ఆశ్రయించింది.

**కరూర్ పై కమిటీ**

తమిళనాడులోని కరూర్ లో నటుడు విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ ర్యాలీలో జరిగిన ఘోర తొక్కిసలాట ఘటనపై ఎన్డీయే దృష్టి సారించింది. ఈ దుర్ఘటనకు దారితీసిన పరిస్థితులు, వాస్తవాలను వెలికితీసేందుకు 8 మంది ఎంపీలతో కూడిన ఉన్నతస్థాయి నిజ నిర్ధారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి ప్రముఖ నటి, బీజేపీ ఎంపీ హేమమాలిని నాయకత్వం వహించనున్నారు. ఈ మేరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సోమవారం ఈ కమిటీని ప్రకటించారు. ఈ బృందంలో మిత్రపక్షాలైన టీడీపీ, శివసేన పార్టీల ఎంపీలకు కూడా స్థానం కల్పించారు. టీడీపీ తరఫున ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్, శివసేన నుంచి శ్రీకాంత్ షిండే సభ్యులుగా వ్యవహరించనున్నారు. వీరితో పాటు కేంద్ర మాజీ మంత్రి అనురాగ్ ఠాకూర్, తేజస్వి సూర్య, బ్రిజ్ లాల్, అపరాజిత సారంగి, రేఖా శర్మ వంటి బీజేపీకి చెందిన సీనియర్ ఎంపీలు కూడా ఈ కమిటీలో ఉన్నారుఇటీవల కరూర్ లో జరిగిన విజయ్ సభకు భారీగా జనం తరలిరావడంతో తొక్కిసలాట జరిగి, సుమారు 40 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ ఘటన తమిళనాడు రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపింది. ఈ నేపథ్యంలో, ఎన్డీయే ఏర్పాటు చేసిన ఈ బృందం త్వరలోనే కరూర్ లో పర్యటించనుంది. క్షేత్రస్థాయిలో పర్యటించి, బాధితులు, స్థానిక అధికారులతో మాట్లాడి సమగ్ర వివరాలు సేకరించి, కేంద్ర ప్రభుత్వానికి నివేదికను అందజేయనుంది.

**చికిత్స పొందుతూ వృద్ధురాలు మృతి.. కరూర్ తొక్కిసలాట ఘటనలో 41కి చేరిన మృతుల సంఖ్య**

కరూర్ తొక్కిసలాట ఘటనలో తీవ్ర అస్వస్థకు గురైన ఓ వృద్ధురాలు చికిత్స పొందుతూ సోమవారం మరణించింది. దాంతో ఇప్పటివరకు ఈ ఘటనలో మరణించిన వారి సంఖ్య 41కి పెరిగింది. కరూర్ జిల్లాకు చెందిన 65 ఏళ్ల వృద్ధురాలు సుగుణ శనివారం రాత్రి నటుడు విజయ్ ఎన్నికల ర్యాలీలో జరిగిన తొక్కిసలాటలో కిందపడి తీవ్ర అస్వస్థతకు గురైంది. అప్పటి నుంచి ఆమె వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ ఇవాళ చనిపోయింది. ఇప్పటివరకు ఈ ఘటనలో మరణించిన వారి సంఖ్య 41కి చేరగా.. వారిలో 18 మంది మహిళలు, 13 మంది పురుషులు, 10 మంది చిన్నారులు ఉన్నారు. ఆ 10 మంది చిన్నారుల్లో ఐదుగురు బాలురు కాగా.. మరో ఐదుగురు బాలికలు. మృతుల్లో 34 మంది కరూర్ జిల్లాకే చెందిన వారు కాగా.. ఈరోడ్, తిరుప్పూర్, దిండిగల్ జిల్లాలకు చెందిన వారు ఇద్దరేసి ఉన్నారు. మరొకరు సాలెం జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతుల్లో రెండేళ్ల చిన్నారి కూడా ఉన్నారు. ఓ 28 ఏళ్ల మహిళ, తన ఇద్దరు పదేళ్లలోపు కుమార్తెలు కూడా ఈ ఘటనలో మరణించారు. అక్టోబర్‌లో పెళ్లి కోసం నిశ్చితార్థం జరిగిన 24 ఏళ్ల యువకుడు, 24 ఏళ్ల యువతి కూడా ఈ తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయారు.

# నేను ఎక్కడికీ పారిపోను: నేపాల్ మాజీ ప్రధాని ఓలి

**ఇంటర్నెట్ డెస్క్:** ఇటీవల నేపాల్‌లో జరిగిన జెన్–జెడ్ ఆందోళనల నేపథ్యంలో నేపాల్ మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలీ దేశం వీడి వెళ్లనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ వార్తలపై ఓలీ స్పందిస్తూ.. తనపై జరుగుతున్న ప్రచారాన్ని ఖండించారు. తాను దేశం విడిచి ఎక్కడికీ పారిపోనని అన్నారు. ఎటువంటి ఆధారం లేని ఈ ప్రభుత్వానికి దేశాన్ని అప్పజెప్పి తాను పారిపోతానని అనుకుంటున్నారా..? అని పార్టీ యువ విభాగాన్ని ప్రశ్నించారు. ప్రస్తుత ప్రభుత్వం తన భద్రత, అధికారిక హక్కులను రద్దు చేయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తాను ఎవరికీ భయపడనని.. దేశంలోనే ఉండి తన రాజకీయ పోరాటాన్ని కొనసాగిస్తానని ఓలీ అన్నారు. దేశంలో శాంతిభద్రతలు, రాజ్యాంగ పాలనను తిరిగి పునరుద్ధరించడానికి కట్టుబడి ఉన్నానన్నారు. సుశీలా కార్కి నేతృత్వంలోని పరిపాలనకు ఎటువంటి చట్టబద్ధత లేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజల తీర్పుతో కాకుండా..



విధ్వంసం శక్తుల ద్వారా అధికారంలోకి వచ్చిందని మండిపడ్డారు. ఇప్పటికి కూడా తనకు బెదిరింపు సందేశాలు వస్తున్నాయన్నారు. నిరసనకారులు తన నివాసాన్ని ధ్వంసం చేయడంతో ప్రస్తుతం గుండు ప్రాంతంలోని అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. నేపాలీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేర్ బహదూర్ దేవుబా, అర్జు రాణా దేవుబా, రమేష్ లేఖక్ సహా ఇతర నాయకుల పాస్‌పోర్ట్‌లను నిలిపివేయాలని తన నేతృత్వంలోని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలని స్పష్టం చేశారు. ఇటీవల సామాజిక మాధ్యమాల నిషేధంతో మొదలై.. అవినీతికి వ్యతిరేక ఉద్యమంగా మారిన నేపాల్ ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. దీంతో ప్రధాని కేపీ శర్మ సహా పలువురు మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ క్రమంలోనే సుశీలా కార్కిని తాత్కాలిక ప్రధానిగా జెన్–జీ ఎంపిక చేసింది. కార్కి సిఫార్సు మేరకు దేశ అధ్యక్షుడు రామచంద్ర పౌడెల్ పార్లమెంటును రద్దు చేశారు. 2026 మార్చి 5న ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు.

## నిజమైన జాతీయవాదులు నిన్నటి క్రికెట్ మ్యాచ్ చూడరు : సంజయ్ రౌత్

భారత్–పాకిస్థాన్ క్రికెట్ జట్ల మధ్య ఆదివారం రాత్రి జరిగిన ఆసియాకప్ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. ఈ క్రమంలో దేశ ప్రధాని, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు సహా పలువురు ప్రముఖులు భారత క్రికెట్ జట్టుకు అభినందనలు తెలియజేశారు. కానీ కొందరు మాత్రం ఈ




విజయంపై స్పందించలేదు. దాంతో భారత జట్టును అభినందించని వారిపై బీజేపీ విమర్శలు గుప్పించింది. వారంతా పాకిస్థాన్ సపోర్టర్‌లు అని ఆరోపించింది. ఈ నేపథ్యంలో ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన ఎంపీ సంజయ్ రౌత్ స్పందించారు. బీజేపీ పేరును ప్రస్తావించకుండానే విమర్శలు గుప్పించారు. నిజమైన జాతీయవాదులు అసలు నిన్నటి మ్యాచ్‌ను చూడనే చూడరని ఆయన వ్యాఖ్యానించారు. మోసిన్ నఖ్వీ చేతుల మీదుగా భారత క్రికెట్ జట్టు ట్రోఫీని స్వీకరించకపోవడం అనేది ఒక పెద్ద డ్రామా అని విమర్శించారు. భారత క్రికెట్ జట్టు సభ్యులు 10 రోజుల క్రితం మోసిన్ నఖ్వీతో కరచాలనం చేసిన ఘటనకు సంబంధించిన వీడియోను తాను ఎక్స్ ఖాతాలో పోస్టు చేశానని చెప్పారు. అప్పుడు షేక్ హ్యాండ్ ఇచ్చి, ఇప్పుడు ట్రోఫీని నిరాకరించడం డ్రామా కాకపోతే మరేందని ప్రశ్నించారు. అసలు పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడేందుకు ఒప్పుకుని భారత్.. మనదేశపు సైన్యాన్ని, పహల్గామ్ మృతులను, మృతుల కుటుంబాలను అవమానించిందని రౌత్ వ్యాఖ్యానించారు. మ్యాచ్ ఆడటం ఎందుకు, ట్రోఫీని నిరాకరించడం ఎందుకు..? అని ఆయన ప్రశ్నించారు.

## మళ్లీ 'మెలోడీ' మూమెంట్: జార్జియా మెలోనీ ఆత్మకథకు మోదీ ముందుమాట

**ఢిల్లీ:** భారత్, ఇటలీ ప్రధానులు నరేంద్రమోదీ, జార్జియా మెలోనీ మంచి స్నేహితులు అంతర్జాతీయ వేదికలపై వారిద్దరూ కలుసుకొన్నప్పుడు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకుంటుంటారు. ఈ స్నేహంతో మెలోనీ పుస్తకానికి మోదీ ముందుమాట రాశారు. I Am Giorgia — My Roots, My Principles పేరిట రాసిన మెలోనీ ఆత్మకథ ఇండియన్ ఎడిషన్‌ను త్వరలో మార్కెట్‌లోకి




తీసుకురానున్నారు. దీనిని 'హర్ మన్‌కీ బాత్' అని అభివర్ణించిన ప్రధాని మోదీ.. ముందుమాట రాశారు. అది తనకు దక్కిన గొప్ప గౌరవం అని ఎక్స్ వేదికగా వెల్లడించారు. "పీఎం మెలోనీ జీవితం, నాయకత్వం కాలంతో సంబంధం లేని సత్యాలను మనకు గుర్తుచేస్తాయి. ఈ ఉత్తేజకర జీవిత చరిత్రకు భారత్‌లో మంచి ఆదరణ లభిస్తుంది" అని రాసుకొచ్చారు. సాంస్కృతిక వారసత్వం, సమానత్వంపై ఆమెకు అమితమైన విశ్వాసం ఉందని కొనియాడారు. ఎన్నో అంశాల్లో ఇరుదేశాల మధ్య సారుప్యతలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ బుక్ అసలు వెర్షన్ 2021లోనే పబ్లిష్ అయి, బెస్ట్ సెల్లర్‌గా నిలిచింది. అప్పుడు మెలోనీ విపక్షంలో ఉన్నారు. 2025, జూన్‌లో దీనిని అమెరికాలో విడుదల చేశారు. అప్పుడు దానికి అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పెద్ద కుమారుడు ముందుమాట రాశారు. ఈ పుస్తకంలో మెలోనీ తాను ఎదుర్కొన్న సవాళ్లు, ఎన్నికల ప్రచార సమయంలో గర్భిణిగా, అవివాహితురాలైన తల్లిగా ఎదుర్కొన్న ఇబ్బందులను ప్రస్తావించారు. కాగా.. మోదీ, మెలోనీలు దిగిన ఫొటోలు ఎప్పుడూ నెట్టింట్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయన్న సంగతి తెలిసిందే. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని దుబాయ్ వేదికగా జరిగిన 'కాప్ 28' సదస్సు సందర్భంగా వీరిద్దరూ సెల్ఫీ తీసుకున్నారు. దీన్ని మెలోని ఎక్స్‌లో షేర్ చేశారు. దానికి మెలోడీ (ఇద్దరి పేర్లలోని అక్షరాలు కలిసేలా) అనే హ్యాష్‌ట్యాగ్‌ను జత చేశారు. అప్పటినుంచి ఈ Melodi పదం ట్రెండ్ అయ్యింది. నాటి ఫొటోపై ప్రధాని మోదీ కూడా స్పందిస్తూ.. "స్నేహితుల్ని కలుసుకోవడం ఎల్లప్పుడూ సంతోషంగా ఉంటుంది" అని బదులిచ్చారు. ఇటలీ, కెనడాలో జరిగిన జీ7 సదస్సులోనూ వీరు దిగిన ఫొటోలు నెట్టింట చక్కర్లు కొట్టాయి.

## 'రాహుల్ ప్రాణాలకు ముప్పు'

**న్యూఢిల్లీ:** ఒక టెలివిజన్ చర్చా కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని, ఏబీవీపీ మాజీ నేత చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ, హోంమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు.



ఈ విధమైన వ్యాఖ్యలు చేసిన నేతపై వెంటనే చర్యలు తీసుకోకపోతే లోక్‌సభలో ప్రతిపక్ష నేతపై హింసకు పాల్పడినట్లు నిర్ధారణ అవుతుందని వేణుగోపాల్ వ్యాఖ్యానించారు. ఆ లేఖలో కేసీ వేణుగోపాల్ ఆర్ఎస్ఎస్ విద్యార్థి విభాగం అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ప్రింటు మహదేవ్ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై హత్యా బెదిరింపులకు పాల్పడ్డారని పేర్కొన్నారు. మహదేవ్ బీజేపీ ప్రతినిధి అని, ఒక మలయాళ ఛానెల్‌లో జరిగిన చర్చా కార్యక్రమంలో ఈ విధమైన వ్యాఖ్యలు చేశారన్నారు. రాహుల్ గాంధీని ఛాతీపై కాల్చి చంపాలని మహదేవ్ బహిరంగ ?ప్రకటన చేశారని, ఇది ఎంతమాత్రం నోరు జారడం కాదని, పొరపాటు, అతిశయోక్తి అంతకన్నా కాదన్నారు. ఇది ప్రతిపక్ష నేత, దేశంలోని అగ్ర రాజకీయ నాయకులలో ఒకరైన వ్యక్తికి ఎదురైన హత్యా బెదిరింపని వేణుగోపాల్ పేర్కొన్నారు. బీజేపీ అధికార ప్రతినిధి ఇలాంటి విషపూరిత మాటలు మాట్లాడటం చూస్తుంటే రాహుల్ గాంధీ ప్రాణాలకు ముప్పు ఏర్పడటమే కాకుండా, రాజ్యాంగం ప్రకారం ప్రతీ పౌరునికి ఇవ్వవలసిన ప్రాథమిక భద్రతా హామీలకు భంగం వాటిల్లినట్లు అవుతుందని వేణుగోపాల్ అన్నారు. కాగా రాహుల్ గాంధీ భద్రతను పర్యవేక్షిస్తున్న సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) ఇటీవల రాహుల్ గాంధీ భద్రతకు ముప్పు ఉందని హోంశాఖకు పలు లేఖలు రాసిందని వేణుగోపాల్ గుర్తు చేశారు. అలాగే సీఆర్‌పీఎఫ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు రాసిన ఒక లేఖ అనుమానాస్పద పరిస్థితుల్లో మీడియాకు లీక్ అయ్యిందని అన్నారు. రాహుల్ గాంధీని తమ హక్కుల పరిరక్షకునిగా భావిస్తున్న లక్షలాది మంది భారతీయులు ఆయనకు ప్రాణహాని ఉందని తెలిసి, తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీకి ఎదురైన బెదిరింపు కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదని, ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తిపై జరిగిన దాడి అని అన్నారు. ఇది ఉద్దేశపూర్వకంగా చేసిన చర్య అని, అందుకే దీనిపై హోంశాఖ త్వరగా, నిర్ణయాత్మకంగా, బహిరంగంగా చర్య తీసుకోవడంలో విఫలమైతే, ఈ చర్యకు సహకరించినట్లు అవుతుందని వేణుగోపాల్ పేర్కొన్నారు.

## కన్సల్టెంట్‌గా పనిచేశా.. రూ.241 కోట్లు సంపాదించా

**పాట్నా:** ఎన్నికల వ్యూహకర్త నుంచి రాజకీయ నాయకుడిగా మారిన ప్రశాంత్ కిషోర్‌కు చెందిన జన్ సురాజ్ నిధుల గురించి బీజేపీ ఎంపీ సంజయ్ జైస్వాల్ ప్రశ్నించారు. షెల్ కంపెనీల ద్వారా ఆయన కోట్లు సేకరించారని ఆరోపించారు. 'నష్టాల్లో నడుస్తున్న కంపెనీలు ప్రశాంత్ కిషోర్‌కు మాత్రమే కోట్ల రూపాయలు ఎందుకు ఇస్తాయి? కాంగ్రెస్ పాలనలో (కేంద్రంలో) ప్రతి గ్రామస్తుడికి 'స్కామ్' అనే పదం



తెలిసినట్లే, ప్రశాంత్ కిషోర్ ద్వారా రౌండ్–ట్రిప్పింగ్ అంటే ఏమిటో అందరికీ తెలుస్తుంది' అని అన్నారు. కాగా, ప్రశాంత్ కిషోర్ దీనిపై స్పందించారు. పార్టీ నిధులు పారదర్శకంగా, క్లీన్‌గా ఉన్నాయని తెలిపారు. పలు సంస్థలకు తాను కన్సల్టెంట్‌గా పనిచేసి మూడేళ్లలో రూ. 241 కోట్లు సంపాదించినట్లు తెలిపారు. 'నేను రూ.31 కోట్లు జీఎస్టీగా, రూ.20 కోట్లు ఆదాయపు పన్నుగా చెల్లించా. రూ. 98 కోట్లు చెక్ చెల్లింపు ద్వారా జన్ సురాజ్‌కు విరాళంగా ఇచ్చా' అని అన్నారు. పార్టీ ఖాతాలకు చెల్లింపులన్నీ చెక్కుల ద్వారా జరిగాయని తెలిపారు. ఇతర వనరుల నుంచి కూడా విరాళాలు అందినట్లు చెప్పారు. నిధుల సేకరణలో ఎలాంటి అవకతవకలు జరుగలేదని అన్నారు. మరోవైపు సొంత రాష్ట్రమైన బీహార్‌ను మార్చాలన్న లక్ష్యంతోనే రాజకీయాల్లోకి వచ్చినట్లు ప్రశాంత్ కిషోర్ తెలిపారు. 'నేను డబ్బు సంపాదించడానికి బీహార్ రాలేదు. నా దగ్గర ఉన్న ప్రతి రూపాయి ప్రభుత్వ పర్యవేక్షణలో ఉన్నది. ఈ వ్యవస్థ మారే వరకు పదేళ్ల పాటు నేను బీహార్‌లోనే ఉంటా' అని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో తన పార్టీ పోటీ చేస్తుందని ఇప్పటికే ఆయన స్పష్టం చేశారు.

## రాజీనామాలు చేయకపోతే తొలగింపులే


అమెరికాలో లక్ష మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు మంగళవారం రాజీనామా చేస్తున్నారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పాలనకు వచ్చిన వెంటనే ప్రభుత్వ రంగంలో భారీగా ఉద్యోగుల తగ్గింపునకు శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఉద్యోగాల నుంచి తప్పుకొనే ఉద్యోగులకు ట్రంప్ సర్కారు స్వచ్ఛంద రాజీనామాల కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఈ రాజీనామా కార్యక్రమంలో భాగంగా లక్ష మందికి పైగా ప్రభుత్వ ఉద్యోగులు రాజీనామాలకు సిద్ధమయ్యారు. దీనికి మంగళవారం తుది గడువు కావడంతో అంగీకరించిన వారందరూ ఆ రోజున రాజీనామా చేస్తారని భావిస్తున్నారు. ఒకవేళ ఉద్యోగులు స్వచ్ఛందంగా రాజీనామాలు చేయకపోతే పెద్ద ఎత్తున తొలగింపు ప్రణాళికలను సిద్ధం చేయాలని ఫెడరల్ ఏజెన్సీలను వైట్‌హౌస్ ఆదేశించింది. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ప్రభుత్వ రంగంలో అత్యంత భారీ సంఖ్యలో నిష్క్రమణలు ఇవే కావడం గమనార్హం. కాగా చెప్పినట్లు రాజీనామా చేసిన ఉద్యోగులకు ఎనిమిది నెలలపాటు అడ్మినిస్ట్రేటివ్ లీవ్ ఇచ్చి ఆ ఎనిమిది నెలల కాలానికి వేతనాలు, ఇతర ప్రయోజాలు ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇందు కోసం ప్రభుత్వానికి 14.8 బిలియన్ డాలర్లు ఖర్చు కానుంది. అయితే ఉద్యోగుల తగ్గింపుతో దీర్ఘకాలికంగా ఏటా 28 బిలియన్ డాలర్లు ప్రభుత్వానికి ఆదా అవుతాయని అధికారులు చెబుతున్నారు.

## ఈసీ ప్రయత్నాన్ని వ్యతిరేకిస్తూ కేరళ అసెంబ్లీ ఏకగ్రీవ తీర్మానం

ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణను వ్యతిరేకిస్తూ కేరళ అసెంబ్లీ ఇవాళ ఏకగ్రీవ తీర్మానం చేసింది. కేరళలో ఓటర్ల జాబితా ప్రత్యేక అత్యవసర సవరణ చేపట్టేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమవుతున్న క్రమంలో.. ఆ రాష్ట్రంలోని అధికార లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్ ప్రతిపక్ష యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ కలిసి



అందుకు వ్యతిరేకంగా ఏకగ్రీవ తీర్మానం చేశాయి. ముఖ్యమంత్రి పినరయి విజయన్ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తీర్మానానికి ప్రతిపక్ష కూటమి మద్దతు తెలిపింది. దాంతో తీర్మానం ఏకగ్రీవంగా సభ ఆమోదం పొందింది. ఈ సందర్భంగా తీర్మానంలో సవరణల కోసం ఎమ్మెల్యే షంసుద్దీన్ చేసిన రెండు ప్రతిపాదనలకు సీఎం అంగీకారం తెలిపారు. మిగతా సవరణల ప్రతిపాదనలను స్పీకర్ తోసిపుచ్చారు. ఎన్నికల జాబితాలో 'ప్రత్యేక అత్యవసర సవరణ' అనేది దేశంలో 'నేషనల్ పాపులర్ రిజిస్టర్ అమలుకు వెనుక ద్వారం లాంటిదని తీర్మానంలో పేర్కొన్నారు. కాగా కేరళ, పశ్చిమబెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడ్డాయని, ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో అధికార బీజేపీకి లబ్ధి చేకూర్చే ప్రయత్నం చేస్తోందని దేశంలోని విపక్ష పార్టీల నేతలు విమర్శిస్తున్నారు.



# థామ నుంచి ఫస్ట్ సింగిల్ ప్రోమో రిలీజ్




నేషనల్ క్రష్ రష్మిక మందన్నా, ఆయుష్మాన్ ఖురానా జంటగా నటిస్తున్న లేటెస్ట్ క్రేజీయస్ట్ ప్రాజెక్ట్ 'థామ'. మాడాక్ హారర్ కామెడీ యూనివర్స్‌లో నాల్గవ భాగంగా తెరకెక్కుతోన్న ఈ చిత్రానికి ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహిస్తున్నాడు. దినేష్ విజన్, అమర్ కౌశిక్ నిర్మిస్తున్న 'థామ' నుంచి రీసెంట్‌గా వచ్చిన టీజర్‌కు సోషల్ మీడియాలో విపరీతమైన క్రేజ్ రాగా.. తాజాగా ఫస్ట్ సింగిల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. 'తుమ్మెరేనహుయే' అంటూ సాగే ఫస్ట్ సింగిల్ ప్రోమోను రిలీజ్ చేశారు. ఇందులో రష్మిక లుక్ అండ్ డ్యాన్స్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. తుమ్మెరేనహుయే సింగిల్ ఫుల్ సాంగ్ రేపు (సెప్టెంబర్ 29)న రాబోతున్నట్లు తెలుపుతూ.. 'లవ్ అండ్ హార్ట్ బ్రేక్ తర్వాత ప్రతీ అమ్మాయి యొక్క వాయిస్ సాక్షిగా చూడండి' అనే క్యాప్షన్ ఇచ్చారు. ప్రజెంట్ ఈ సాంగ్ ప్రోమో రష్మిక ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకుంటుంది. కాగా.. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోన్న ఈ మూవీ దీపావళి స్పెషల్‌గా ఆడియన్స్ ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతున్నది.

# సుడిగాలి సుధీర్ పాన్ ఇండియా మూవీ.. ఆసక్తిగా టైటిల్!

జబర్దస్త్ కామెడీ షో ఫేమ్ తెచ్చుకున్న సుడిగాలి సుధీర్.. ఆ తర్వాత హీరోగానూ ఎంట్రీ ఇచ్చాడు. సాఫ్ట్‌వేర్ సుధీర్, గాలోడు లాంటి చిత్రాలతో మెప్పించాడు. తాజాగా మరో కొత్త సినిమాను ప్రకటించాడు. తన కెరీర్‌లో వస్తోన్న ఐదో చిత్రానికి హైలెస్సో అనే టైటిల్ ఖరారు చేశారు. టైటిల్‌తో పాటు పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ మూవీకి కుమార్ కోట దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను శివ చెర్రీ, రవికిరణ్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో నటాషా సింగ్, నక్ష శరణ్ హీరోయిన్లుగా కనిపించనున్నారు. ఈ చిత్రం తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోనూ విడుదల చేయనున్నారు. ఈ నాలుగు భాషల్లోనూ రిలీజ్ చేసిన మూవీ పోస్టర్స్ అభిమానులను తెగ ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాతో సుడిగాలి సుధీర్ పాన్ ఇండియా హీరోగా మారనున్నారు.

# విక్రమ్‌తో సినిమా.. కథ విన్న తర్వాత రిజెక్ట్ చేశారు: డైరెక్టర్



కోలీవుడ్ నటుడు విక్రమ్‌కు పాన్ ఇండియా రేంజ్‌లో అభిమానులు ఉన్నారు. ఆయనకు కథ నచ్చిందంటే అందులో నటించడానికి ఎంతవరకైనా వెళతారు. అయితే కథ ఆయనకు నచ్చాలి అంతే. వీరదీరసూరన్ చిత్రం తర్వాత విక్రమ్ ఇప్పటివరకు మరో చిత్రంలో నటించలేదు. అయితే పలు కథలు వింటున్నారు. అలా 96, సత్యం సుందరం చిత్రాల దర్శకుడు ప్రేమ్‌కుమార్ దర్శకత్వంలో నటించనున్నట్లు ఇటీవల ప్రచారం జరిగింది. అయితే అది కూడా సెట్ పైకి వెళ్లలేదు. అందుకు కారణాలను దర్శకుడు ప్రేమ్‌కుమార్ తెలుపుతూ.. తాను విక్రమ్ హీరోగా చిత్రం చేయాలని భావించినప్పుడు కథ రెడీ కాలేదని తెలిపారు. అయితే తన వద్ద ఉన్న రెండు కథలు సింగిల్ లైన్‌లను ఆయనకు వినిపించానని చెప్పుకొచ్చారు. అందులో విక్రమ్‌కు ఒక కథ నచ్చడంతో చేద్దామని కూడా చెప్పారు. దీంతో తాను పూర్తి స్క్రిప్ట్ రెడీ చేసి విక్రమ్ కు చెప్పగా ఆయన ఈ స్క్రిప్టు కాదు మీరు చెప్పిన ప్రేమకథా చిత్రం చేద్దామని మరోసారి చెప్పారు. అయితే ఓ చిత్రానికి కథను సిద్ధం చేసిన తర్వాత మరో కథను రెడీ చేయడానికి చాలా సమయం పడుతుందని విక్రమ్‌తో తాను చెప్పానన్నారు. దీంతో విక్రం హీరోగా చేయాల్సిన కథ అలా నిలిచిపోయిందని దర్శకుడు ప్రేమ్ కుమార్ గుర్తుచేసుకున్నారు. ప్రస్తుతం ఆయన మలయాళ స్టార్ నటుడు ఫహాద్ ఫాజిల్ హీరోగా చిత్రం చేయడానికి రెడీ అవుతున్నట్లు తెలిసింది. ఫహాద్ ఫాజిల్‌కు మలయాళంతో పాటు తెలుగు, తమిళంలోనూ మంచి మార్కెట్ ఉంది. ఈయన ఇటీవల వడివేలుతో కలిసి నటించిన మారిశన్ చిత్రం మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. కాగా ప్రేమ్‌కుమార్ దర్శకత్వంలో ఫాహత్ ఫాజిల్ నటించే చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉందన్నది గమనార్హం.



# ఇండస్ట్రీలో కొత్త రికార్డులు నమోదు చేస్తున్న ఓజీ

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన తాజా సినిమా 'ఓజీ బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టిస్తోంది. సెప్టెంబర్ 25న గ్రాండ్‌గా విడుదలైన ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా మొదటి షో నుంచే బ్లాక్ బస్టర్ టాక్ సొంతం చేసుకుంది. స్టార్ డైరెక్టర్ సుజిత్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాకు అన్ని వర్గాల ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ప్రేక్షకుల అంచనాలను మించి తనదైన స్టైల్, పవర్ ఫుల్ యాక్షన్‌తో పవన్ కల్యాణ్ అలరించడంతో సినిమా మొదటి రోజే రూ.154 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ నమోదు చేసి, సెన్సేషన్ క్రియేట్ చేసింది. ఇక డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణ సంస్థ అధికారికంగా , 'ఓజీ' సినిమా నాలుగు రోజుల్లోనే రూ.252 కోట్ల గ్రాస్ వసూళ్లను సాధించినట్టు పేర్కొంది. ఈ సందర్భంగా చిత్ర బృందం ఓ ప్రత్యేక పోస్టర్‌ని విడుదల చేసి సంతోషం వ్యక్తం చేసింది. పాన్ ఇండియా రేంజ్‌లో విడుదలైన 'ఓజీ' అమెరికాలో కూడా ప్రభంజనం సృష్టిస్తోంది. %వి%5 మిలియన్ (దాదాపు రూ.40 కోట్లు) కలెక్షన్లు వచ్చినట్లు ట్రేడ్ వర్గాలు పేర్కొంటున్నాయి. దీంతో ఓజీ సినిమా ఓవర్సీస్ మార్కెట్లో పవన్ కల్యాణ్ కెరీర్‌లో అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రంగా నిలిచింది. పవన్ కల్యాణ్ స్టైలిష్ గ్యాంగ్‌స్టర్ లుక్, థమన్ సంగీతం, పవర్ఫుల్ బీజీఎం, అద్భుతమైన యాక్షన్ సీక్వెన్స్‌లు, హీరోయిన్ ప్రియాంక అరుళ్ మోహన్ గ్లామరస్ ప్రెజెన్స్, విలన్‌గా ఇమ్రాన్ హష్మీ పవర్ ఫుల్ రోల్ సినిమాకి చాలా ప్లస్ అయ్యాయి. ఇక ఈ సినిమాలో ప్రముఖులు శ్రియా రెడ్డి, అర్జున్ దాస్, జగపతి బాబు, ప్రకాశ్ రాజ్, రావు రమేష్, అభిమన్యు సింగ్, తదితరులు తమ పాత్రలతో ఆకట్టుకున్నారు. వెన్నెల కిశోర్, కిక్ శ్యామ్, బిగ్ బాస్ ఫేమ్ శుభశ్రీ రాయగురు లాంటి వారు కూడా కీలక పాత్రల్లో కనిపించి మెప్పించారు ప్రస్తుత టాక్, కలెక్షన్లు చూస్తుంటే పవన్ కల్యాణ్ కెరీర్‌లోనే ఇది మోస్ట్ సక్సెస్‌ఫుల్ సినిమాగా నిలవనుందని విశ్లేషకుల అంచనా. సినిమా సక్సెస్‌తో అభిమానులు ఫుల్ జోష్‌లో ఉండగా, చిత్ర బృందం విజయోత్సవాలకు సిద్ధమవుతోంది. ఓజీకి సీక్వెల్ కూడా ఉంటుందని మేకర్స్ ప్రకటించగా , ఆ సీక్వెల్‌లో పవన్ కళ్యాణ్ నటిస్తారా, లేకుంటే వేరే హీరోతో మూవీని తెరకెక్కిస్తారా అన్నది చూడాలి.



# విలన్ పాత్రలో టాలీవుడ్ హీరోయిన్

టాలీవుడ్ ఇండస్ట్రీలో చాలామంది హీరోయిన్లు ఉన్న సంగతి తెలిసిందే. కానీ కొంతమంది హీరోయిన్లు ఒకటి లేదా రెండు సినిమాలతోనే పాపులర్ అవుతూ ఉంటారు. అలాంటి వారిలో మీనాక్షి చౌదరి ఒకరు. ఈ పొడుగు కాళ్ళ సుందరి... హర్యానా నుంచి వచ్చి మన టాలీవుడ్ ఇండస్ట్రీలో సెటిల్ అయ్యారు. ఇచ్చట వాహనములు నిలుపరాదు అనే సినిమాతో తెలుగు ప్రేక్షకులు ముందుకు వచ్చిన ఈ బ్యూటీ... గుంటూరు కారం, లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం లాంటి బంపర్ హిట్ సినిమాలు అందుకున్నారు. దీంతో తెలుగులో మరిన్ని అవకాశాలు ఆమెకు వస్తున్నాయి. ఇలాంటి నేపథ్యంలో బాలీవుడ్ ఇండస్ట్రీ వైపు కూడా ఆమె వెళ్తున్నారు. ప్రస్తుతం ఫోర్స్ 3 సినిమాలో మీనాక్షి చౌదరి ఓ ప్రత్యేక పాత్రలో కనిపించనున్నారట. అయితే ఈ సినిమా తర్వాత... మరో సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీని ఏలేందుకు మీనాక్షి చౌదరి సిద్ధమైనట్లు చెబుతున్నారు. బాలీవుడ్ లో తన సెకండ్ సినిమాలో విలన్ పాత్ర ఆఫర్ వచ్చిందట. ఈ మేరకు ఆమెతో చర్చలు జరుగుతున్నాయట. ఆ నెగిటివ్ పాత్ర చేస్తే.. మీనాక్షి చౌదరి కెరీర్ ఓ రేంజ్ కు వెళుతుందట. ఈ సినిమాపై త్వరలోనే అధికారిక ప్రకటన రానుందట.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.